RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:37 SUNDAY,JULY 5,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :37 ఆదివారం, జూలై 5, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గుడ్ న్యూస్ రాబోయే15 రోజుల పాటు భారీ వర్షాలు..

# ఇక రైతులకు పండగే



తెలంగాణ పత్రిక ప్రతినిధి : దేశవ్యాప్తంగా వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. గడిచిన జూన్ నెలలో తీవ్ర ఎండలు, వర్షభావ పరిస్థితులతో అల్లాడిపోయిన ప్రజలకు, దేశ రైతాంగానికి భారత వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. రాబోయే 15 రోజుల్లో దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు వెల్లడించారు. వర్షాలు లేక అల్లాడుతున్న రైతులకు వాతావరణ శాఖ ఎగిరి గంతేసే వార్త చెప్పింది. రాబోయే 15 రోజుల్లో దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు ఉత్తర, మధ్య భారత దేశంలో శరవేగంగా విస్తరిస్తుండటంతో వాతావరణం మిగతా2లో

# మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. అప్పుల రాష్ట్రంగా మార్చారు

(తెలంగాణ పత్రిక):నాగర్‌కర్నూల్, జులై 4:



దొరలకు సమస్యలపై అవగాహన ఉండకపోవచ్చుని.. పేదల మధ్య పెరిగిన తనకు సమస్యలు తెలియవా? అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తట్ట పనికి, మట్టి పనికి మనమే కావాలి.. కానీ, పరిపాలనకు పాలమూరు బిడ్డలు పనికిరారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి, విత్తనానికి మధ్య బంధం ఎలా ఉంటుందో.. పేదవాడికి, పాలన చేసేవాడికి మధ్య అదే బంధం ఉంటుందని పేర్కొన్నారు. అహంకారు లకు బుద్ధి చెప్పాలా? వద్దా? అని ప్రశ్నించారు. గద్దర్ అన్నను గడీ ముందు నిలబెట్టినవారికి ఉరిశిక్ష వేసినా తక్కువే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని మిడ్జిల్‌లో శనివారం కృతజ్ఞత సభ జరిగింది. సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. అప్పుల రాష్ట్రంగా మార్చారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబంలో మిగతా 2లో

# రామ మందిర కేసులో కొత్త ట్విస్ట్..



నిందితుడి సీన్ రీకన్‌స్ట్రక్షన్‌తో బయటపడుతున్న సంచలన నిజాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆయోధ్య రామ మందిర విరాళాల దొంగతనం కేసులో దర్యాప్తు వేగం పుంజుకుంది. నిందితుడు అవినాష్ శుక్లాను పోలీసు రిమాండ్‌లో భాగంగా ఘటనలకు సంబంధించిన ప్రాంతాలకు తీసుకెళ్లిన అయోధ్య పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. దొంగిలించిన విరాళాల నగదును ఇతర నిందితులకు పంచిపెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రదేశాన్ని మిగతా2లో




BRS మళ్లీ అధికారం చేపట్టడం కలే తప్ప కార్యరూపం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రతిపక్ష నాయకుడి పదవి వస్తే ప్రజా సమస్యలపై మాట్లాడని KCR... అధికారం ఇస్తే దోచుకునేందుకు మాత్రం బయటకు వస్తారట అని జవీ ఎద్దేవా చేశారు. రాజకీయ ప్రస్థానం 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్?లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మంత్రులు భట్టివిక్రమార్క, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.

## బండారు ఆగ్రోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్లు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివా రులో బండారు ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనం గా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన రైస్ మిల్‌ను ప్రారం భించారు.



## దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్

- రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత... ఎమ్మెల్యే
- బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 4:(తెలంగాణ పత్రిక): -

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సమీపంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం జరుగుతున్న దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను రాష్ట్ర ఇరిగేషన్ మరియు పౌర సరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి 2లో

## జగిత్యాల జిల్లా కొండగట్టులో మహాద్భుతం..




బండ నుంచి ఉబికి వస్తున్న నీరు! రోగాలను నయం చేసే గుణం ఉందంటూ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కొండగట్టు పరిసర ప్రాంతంలో వేల ఫీట్ల లోతుకు బోరుచేసినా నీటి చుక్క రాదు. ఒకవేళ వచ్చినా ఎండాకాలం ఎండిపోతుంది. కానీ ఓ బండరాయి నుంచి మాత్రం నీళ్లు ఉబికి వస్తున్నాయి.

## గుజరాత్ ATS బిగ్ ఆపరేషన్..



8 మంది జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాదులు అరెస్ట్..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ మేజర్ ఆపరేషన్‌లో పాకిస్తాన్ మద్దతు గల నిషేధిత ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహమ్మద్ (జీవవీ)కు చెందిన 8 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసింది. ఈ అరెస్టులు గుజరాత్ మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగాయి. గుజరాత్ ాయా అధికారులు విశ్వసనీయ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌ల ఆధారంగా మిగతా2లో

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సర్కారు లక్ష్యం



12

-అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి.
-జైనలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

"బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

## హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో విషాదం..

ఆరో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య 12

## భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్"ఎయిర్‌పోర్టు"లో కీలక అడుగులు



12

-సీతంపేట, సుజాతనగర్‌లే అనుకూల ప్రాంతాలుగా గుర్తింపు.. -కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడుకు నివేదిక పంపిన మంత్రి తుమ్మల -667 ఎకరాల్లో నిర్మాణానికి అవకాశం... -ఆరు ప్రాంతాల్లో సాధ్యాసాధ్యాల అధ్యయనం..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# గుడ్ న్యూస్ రాబోయే15 రోజుల పాటు భారీ వర్షాలు.. ఇక రైతులకు పండగే

నైరుతి రుతుపవనాలు ఉత్తర, మధ్య భారత దేశంలో శరవేగంగా విస్తరిస్తుండటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిందని.. ఇప్పటికే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్,ఢిల్లీ, హర్యానా, బీహార్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు ప్రారంభమయ్యాయి.?గడిచిన 24 గంటల్లో వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఉత్తర, పశ్చిమ భారత దేశంలో రుతుపవనాల కదలికలు మరింత వేగవంతమయ్యాయని పేర్కొంది.ప్రస్తుతం పోర్‌బందర్, వల్లభ్ విద్యానగర్, నీముచ్, టోంక్, భివానీ, భటిండా మీదుగా సాగుతోందని శాస్త్రవేత్తలు మ్యాప్ ద్వారా వెల్లడించారు.?రానున్న రెండు మూడు రోజుల్లో రుతుపవనాలు దేశంలోని మిగిలిన ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించడానికి పరిస్థితులు అత్యంత అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ స్పష్టం చేసింది.ప్రస్తుతం వాతావరణంలో ఏర్పడిన కొన్ని అరుదైన పరిస్థితులు వర్షాలకు అనుకూలంగా మారాయని నిపుణులు చెప్తున్నారు...ఒకే సమయంలో అటు మధ్య భారతదేశంలో, ఇటు బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు ఏర్పడేందుకు బలమైన అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ జంట అల్పపీడనాలతో పాటు, ఉత్తర భారత్ వైపు విస్తరించిన రుతుపవన ద్రోణి కారణంగా.. అరేబియా సముద్రం, బంగాళాఖాతం రెండింటి నుండి భారీగా తేమతో కూడిన గాలులు దేశం లోపలికి దూసుకొస్తున్నాయి. వీటి ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందిని తెలిపింది.

**125 ఏళ్ల చరిత్రలో జూన్‌లోనే 5వ అత్యల్ప వర్షపాతం**

ఈ ఏడాది జూన్ నెల దేశ చరిత్రలోనే అత్యంత దారుణమైన రికార్డును మూటగట్టుకుంది. దేశవ్యాప్తంగా జూన్ నెలలో ఏకంగా 40 శాతం వర్షపాత లోటు నమోదైంది.వాతావరణ శాఖ రికార్డుల ప్రకారం.. 1901 సంవత్సరం తర్వాత గత 125 ఏళ్లలో నమోదైన ఐదవ అత్యంత పొడి జూన్ నెలగా ఈ ఏడాది జూన్ రికార్డులకెక్కింది. దీనివల్ల ప్రజలు ఉక్కపోత ,వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొన్నారుదేశ చరిత్రలోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైన సంవత్సరాలు

దేశ చరిత్రలో 1905, 1926, 2009, 2014, 2026 ఈ ఐదేళ్లలో జూన్ నెలల్లో అత్యంత తక్కువ వర్షపాతం 100మీ.మీ లోపు నమోదైంది.1905లో శతాబ్దం క్రితం జూన్ నెలలో కేవలం 92.3 మీ.మీ వర్షపాతం నమోదు కాగా, 1926 జూన్ లో వర్షపాతం 97.4 మీ.మీ నమోదైంది. ఇక 2009లో తీవ్రమైన ఎల్ నినో ప్రభావం అత్యంత దారుణంగా కేవలం 87.5 మీ.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. ఆ తర్వాత 2014 జూన్‌లో 93 మీ.మీ వర్షపాతం నమోదుకాగా ఈ ఏడాది జూన్ నెలలో దాదాపు 40 వర్షపాత లోటుతో కేవలం మీ.మీ వర్షపాతం నమోదైంది. జూన్ నెలల్లో వర్షపాతం తక్కువగా నమోదుకావడానికి పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడం వల్ల ఏర్పడే ఎల్ నినో' పరిస్థితులు ప్రధాన కారణంగా మారాయి. దీని కారణంగా రుతుపవనాలు విస్తరించడం కూడా బలహీన పండింది. కేరళా తీరానికి ఇవి సకాలంలో వచ్చినప్పటికీ దేశం లోపలికి విస్తరించే క్రమంలో మాత్రం 10 నుండి 15 రోజుల పాటు ఒకే చోట స్తంభించిపోయాయి. దీని వల్లే జూన్‌లో వర్షపాతం తగ్గింది. ఇదే కాదు అల్పపీడనాల జాడ లేకపోవడం కూడా ఇందుకు ఒక కారణమని అధికారులు చెబుతున్నారు. జూన్ నెలలో బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఎలాంటి వాయుగుండాలు, అల్పపీడనాలు ఏర్పడకపోవడం వల్ల మేఘాలకు కావాల్సిన తేమ అందకపోవడం వల్ల వర్షాలు కురవలేదని తెలిపారు.

# మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. అప్పుల రాష్ట్రంగా మార్చారు

పదేళ్లలో కేసీఆర్ కుటుంబంలో వారికే పదవులు వచ్చాయి. ప్రజాపాలన ఎందుకు పోవాలో ఎక్కడికక్కడ చర్చ పెట్టండి. రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? ఉచిత కరెంట్ ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించినందుకు ప్రజాపాలన పోవాలా?.. మీ దోపిడీకి అడ్డుకట్ట పడినందునే.. ప్రజాపాలన పోవాలని కోరుకుంటున్నారు. ప్రతిదాంట్లో కమీషన్లు తిన్నారు. బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు'.. 'కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు పెరిగితే.. తెలంగాణకు అప్పులు మాత్రమే మిగిలాయి. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి. సమస్యలపై ప్రతిపక్ష నేత మాట్లాడరంట. అధికారం ఇస్తే దోచుకోవడానికి మాత్రం వస్తారట. వాళ్లు దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలు ఆలోచించాలి. అరుంధతి సినిమాలో పశుపతిలా.. కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌లో బంధించాం. ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్ బయటికొచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్‌కు అధికారం అన్నది కలే. బీఆర్ఎస్‌కు గతం తప్ప భవిష్యత్ లేదు. మళ్లీ కాంగ్రెస్ రావాలి. రాహుల్ ప్రధాని కావాలి. రాహుల్‌ను ప్రధానిగా చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది' అని అన్నారు.



## జగిత్యాల జిల్లా కొండగట్టులో మహాద్భుతం..

కొండగట్టు పరిసర ప్రాంతంలో వేల ఫీట్ల లోతుకు బోరువేసినా నీటి చుక్క రాదు. ఒకవేళ వచ్చినా ఎండాకాలం ఎండిపోతుంది. కానీ ఓ బండరాయి నుంచి మాత్రం నీళ్లు ఉబికి వస్తున్నాయి. కొన్నేళ్లుగా నీరు అలా ప్రవహిస్తూనే ఉంది. ఎంత కరువు వచ్చినా.. భూగర్భ జలాలు అడుగంటినా.. ఇక్కడ మాత్రం నీటి ప్రవాహం ఆగలేదు.జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రం ఎంతో పురాతనమైనది. వేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెబుతుంటారు. ఇక్కడ హనుమాన్ కొలువై ఉన్నాడు. గుట్టపైనే స్వామివారు కొలువై ఉన్నారు. అయితే గుట్ట పరిసర ప్రాంతంలో ఎప్పటినుంచో నీటి సమస్య ఉంది. దీంతో కింది నుంచి నీటిని పైకి సరఫరా చేస్తారు. ఇప్పటికీ కొండగట్టులో నీటి సమస్య వెంటాడుతుంది. ఒక వైపు నీటి సమస్య ఉన్నా.. మరోవైపు కొండగట్టులో మెట్ల సమీపంలో అద్భుతం దర్శనమిస్తుంది. ఇక్కడ మండలాల నుంచే నీరు ఉబికి వస్తుంది. ఓ చిన్న బండ నుంచి ఈ నీరు జాలువారుతుంది. గతంలో కొంతమంది వ్యాపారస్తులు ఈ నీటి సమీపంలో ఉన్న బండలు తొలగించారు. దీంతో కొద్ది వరకు ప్రవాహం ఆగిన.. మళ్లీ ఇప్పుడు ఉబికి వస్తుంది. అయితే కొండగట్టులో.. ఎటు చూసినా వనమూలికలు ఉంటాయి. ఈ నీరు కూడా వివిధ చెట్ల నుంచి ప్రవహిస్తూ ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే ఈ నీళ్లు ఆయుర్వేద మందుగా ఉపయోగపడుతుంది. చాలామంది అనారోగ్యం బారిన పడితే ఇక్కడికి వచ్చి నీళ్లను తాగేవారు. ఆ నీటితో రోగం నయం అవుతుందని వారి నమ్మకం. ఈ నీటికి ఉన్న మరో విశేషం ఏంటంటే.. ఎప్పుడూ చల్లగా ఉంటాయి. అంతేకాకుండా రుచికరంగా కూడా ఉన్నాయి. కరువు వచ్చినప్పుడు సమీప ప్రాంత రైతులు ఈ నీటిని తీసుకెళ్లి గ్రామంలో పూజలు నిర్వహిస్తారు. అలా చేస్తే వర్షాలు కురుస్తాయని స్థానిక రైతులు చెబుతున్నారు. అయితే ఈ జలబుగ్గ గురించి చాలామందికి తెలియదు. స్థానికులకు మాత్రమే ఇక్కడ జలబుగ్గ ఉందని తెలుసు. అయితే పూర్తిగా బండరాళ్లు ఉండడంతో అక్కడికి వెళ్లడం కష్టంగా మారింది. ప్రభుత్వం చొరవ చూపి ఈ జలబుగ్గను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. మహిమాన్వితమైన కొండగట్టులో ఎన్నో పవిత్ర క్షేత్రాలు ఉన్నాయి. వాటిలో అత్యంత విశిష్టమైన, అద్భుతమైన ప్రదేశం జలబుగ్గ. పూర్వకాలంలో శ్రీ ఆంజనేయ స్వామి గంగాదేవిని ప్రసన్నం చేసుకోవడానికి ఇక్కడ ఘోర తపస్సు చేశారని, ఆ తపస్సుకు మెచ్చిన గంగాదేవి ఈ ప్రదేశంలో ఉద్భవించి నేటికీ నిరంతరంగా ప్రవహిస్తోందని అక్కడి పూర్వీకులు చెబుతూ వచ్చారు. వేసవికాలంలో తీవ్రమైన ఎండలు ఉన్నా, చుట్టుపక్కల భూగర్భ జలాలు తగ్గిపోయినా, ఈ జలధార మాత్రం ఎన్నడూ ఆగదు. కాలక్రమంలో ఈ ప్రవాహానికి ఎన్నో అడ్డంకులు ఏర్పడినా, వాటన్నింటినీ అధిగమిస్తూ ఈ పవిత్ర జలధార నిరంతరంగా ప్రవహించడం భక్తులందరూ శ్రీ ఆంజనేయ స్వామి మహిమగా భావిస్తారు. పూర్వం మహర్షులు, మునులు ఈ పవిత్ర జలంలో స్నానం చేసి తపస్సు ఆచరించేవారని కూడా స్థానికంగా విశ్వసిస్తారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు శాస్త్రీయ కోణంలో కూడా ఈ జలానికి ప్రత్యేకత ఉంది. దట్టమైన అడవుల గుండా, అనేక ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, వేర్లను స్పృశిస్తూ ప్రవహించే ఈ నీరు సహజసిద్ధమైన స్వచ్ఛతను, ఔషధ గుణాలను సంతరించుకుంటుందని భావిస్తారు. ఈ పవిత్ర మార్గం గుండా గిరి ప్రదక్షిణ చేయడం వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ జలాన్ని భక్తితో సేవించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని కూడా చెబుతారు.

# రామ మందిర కేసులో కొత్త ట్విస్ట్..

నిందితుడు అవినాష్ శుక్లాను పోలీసు రిమాండ్‌లో భాగంగా ఘటనలకు సంబంధించిన ప్రాంతాలకు తీసుకెళ్లిన అయోధ్య పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. దొంగిలించిన విరాళాల నగదును ఇతర నిందితులకు పంచిపెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొం టున్న ప్రదేశాన్ని అవినాష్ శుక్లా గుర్తించినట్లు సమాచారం ఆయోధ్య రామ మందిర విరాళాల దొంగతనం కేసులో దర్యాప్తు వేగం పుంజుకుంది. నిందితుడు అవినాష్ శుక్లాను పోలీసు రిమాండ్‌లో భాగంగా ఘటనలకు సంబంధించిన ప్రాంతాలకు తీసుకెళ్లిన అయోధ్య పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. దొంగిలించిన విరాళాల నగదును ఇతర నిందితులకు పంచిపెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొం టున్న ప్రదేశాన్ని అవినాష్ శుక్లా గుర్తించినట్లు సమాచారం అయోధ్యలోని 14-కోసి పరిక్రమ మార్గం సమీపంలోని ప్రాంతానికి పోలీసులు అవినాష్ శుక్లాను తీసుకెళ్లారు. అక్కడే దొంగిలించిన నగదును అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, కమలేష్ పాండే, టిను యాదవ్‌తో పాటు ఇతర నిందితులకు పంచిపెట్టినట్లు అతను విచారణలో వివరించినట్లు తెలుస్తోంది. సంఘటనా స్థలంలోనే నిందితుడిని ప్రశ్నించిన అధికారులు, మొత్తం ఘటనను పునర్నిర్మించి డబ్బు ఎలా పంపిణీ చేశారనే అంశాలపై వివరాలు సేకరించారు. దర్యాప్తు బృందం తెలిపిన సమాచారం ప్రకారం, అదే ప్రాంతాన్ని కేసుకు సంబంధించిన విలువైన వస్తువులను దాచిపెట్టేందుకు కూడా ఉపయోగించినట్లు అనుమానిస్తున్నారు. అవినాష్ శుక్లా ఇచ్చిన సమాచారంతో అక్కడి సమీపంలో దాచిపెట్టిన ఒక విలువైన వస్తువును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే అది ఏమిటన్న విషయాన్ని అధికారులు అధికారికంగా వెల్లడించలేదు. ఈ స్వాధీనం కేసు దర్యాప్తులో కీలక సాక్ష్యంగా మారే అవకాశం ఉందని వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక దర్యాప్తులో మరో కీలక పరిణామంగా, ఆలయ విరాళాల డబ్బుతో కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్న మారుతి బ్రెజ్జా ఎస్‌యూవీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాన్ని అవినాష్ శుక్లా సోదరుడు అభిషేక్ పేరుతో రిజిస్టర్ చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. విరాళాల నగదును అక్రమంగా వినియోగించి ఈ వాహనం కొనుగోలు చేసినట్లు అనుమానిస్తూ దర్యాప్తు అధికారులు ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తున్నారు. ఈ కేసు ఆలయానికి భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి తదితర విరాళాల దుర్వినియోగం ఆరోపణల చుట్టూ తిరుగుతోంది. ఆలయ విరాళాల నిర్వహణలో భారీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగిస్తోంది. ఈ వ్యవహారంలో ఆలయ ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేసిన విషయం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అయోధ్యలోని న్యాయవాదులు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఆలయ విరాళాల సేకరణ, లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అవినాష్ శుక్లా వద్ద నుంచి రూ.20.39 లక్షలు, కరుణేష్ పాండే వద్ద నుంచి రూ.18.07 లక్షలు, అనుకల్ప్ మిశ్రా వద్ద నుంచి రూ.16.82 లక్షలు, లవ్‌కుష్ మిశ్రా వద్ద నుంచి రూ.14.25 లక్షలు, టిను అలియాస్ రామశంకర్ మిశ్రా వద్ద నుంచి రూ.7.32 లక్షలతో పాటు సుమారు 11 గ్రాముల బంగారం, 375 గ్రాముల వెండి, 1,121 అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. ఈ కేసులో ఇంకా మరిన్ని ఆధారాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు

# గుజరాత్ ATS బిగ్ ఆపరేషన్..

లఈ అరెస్టులు గుజరాత్ మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగాయి. గుజరాత్ ఏటీఎస్ అధికారులు విశ్వసనీయ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌ల ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టారుగుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ మేజర్ ఆపరేషన్‌లో పాకిస్తాన్ మద్దతు గల నిషేధిత ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహమ్మద్ (జీవవీ)కు చెందిన 8 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసింది. ఈ అరెస్టులు గుజరాత్ మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగాయి. గుజరాత్ ఏటీఎస్ అధికారులు విశ్వసనీయ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌ల ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. అరెస్టయిన వారు గత ఆరు నెలలుగా గుజరాత్‌లో జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద నెట్‌వర్క్‌ను విస్తరించడానికి, యువతను తీవ్రవాద భావజాలంతో ప్రేరేపించడానికి, సోషల్ మీడియా ద్వారా రిక్రూట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది.. నిఘా వర్గాల సమాచారంతో రంగంలోకి దిగిన గుజరాత్ ఏటీఎస్ బనాస్కంఠ జిల్లాలో ముగ్గురిని, పటాన్ జిల్లాలో ముగ్గురిని, నవసారి జిల్లాలో ఒకరిని , మధ్యప్రదేశ్ దేవాస్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ మేజర్ ఆపరేషన్‌లో పాకిస్తాన్ మద్దతు గల నిషేధిత ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహమ్మద్ (జీవవీ)కు చెందిన 8 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసింది. ఈ అరెస్టులు గుజరాత్ మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగాయి. గుజరాత్ ఏటీఎస్ అధికారులు విశ్వసనీయ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌ల ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. అరెస్టయిన వారు గత ఆరు నెలలుగా గుజరాత్‌లో జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద నెట్‌వర్క్‌ను విస్తరించడానికి, యువతను తీవ్రవాద భావజాలంతో ప్రేరేపించడానికి, సోషల్ మీడియా ద్వారా రిక్రూట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది.. నిఘా వర్గాల సమాచారంతో రంగంలోకి దిగిన గుజరాత్ ఏటీఎస్ బనాస్కంఠ జిల్లాలో ముగ్గురిని, పటాన్ జిల్లాలో ముగ్గురిని, నవసారి జిల్లాలో ఒకరిని , మధ్యప్రదేశ్ దేవాస్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు

**పోలీస్ కస్టడీకి నిందితులు..!**

పోలీసులు నిందితులపై ఖాశ్రాూ సెక్షన్లు 13, 17, 18, 38, 39, దీచీూ సెక్షన్లు 148, 61 కింద కేసు నమోదు చేశారు. నిందితులు పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మహమ్మద్ హ్యాండ్లర్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు, డిజిటల్ ఆధారాలు, జిహాదీ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు. కోర్టు నిందితులందరినీ 14 రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. ప్రస్తుతం దర్యాప్తు అధికారులు ఉగ్రవాదుల నెట్‌వర్క్, ఫండింగ్ మార్గాలు, పాకిస్తాన్ కనెక్షన్లు, ఇతర సాధ్యమైన ఉగ్రవాద ప్రణాళికలపై విస్తృతంగా విచారణ చేస్తున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో పెద్ద ఎత్తున ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు అయ్యే ముందే కుట్రను ఛేదించినట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం రథయాత్ర సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర భద్రతను బలోపేతం చేసేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. మరిన్ని అరెస్టులు జరగవచ్చని వర్గాలు చెబుతున్నాయి.

## దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సమీపంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం జరుగుతున్న దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను రాష్ట్ర ఇరిగేషన్ మరియు పౌర సరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, చేపట్టిన పనుల నాణ్యత, నిర్మాణ వేగం, సాంకేతిక అంశాలను సమీక్షించారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగునీటి వసతి మరింత మెరుగుపడటంతో పాటు రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నీటి వనరుల సమర్థ వినియోగంతో వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## బండారు ఆగ్రోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్లు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులో బండారు ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన రైస్ మిల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కీలకమని అన్నారు. ఇటువంటి రైస్ మిల్లుల స్థాపన వల్ల స్థానిక రైతులు తమ ధాన్యాన్ని సమీపంలోనే విక్రయించుకునే అవకాశం లభించడంతో పాటు, రవాణా ఖర్చులు తగ్గి గిట్టుబాటు ధరలు పొందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే విధంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, రైతులు మరియు పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తోందని ఆయన అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు రైస్ మిల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, యాజమాన్యాన్ని అభినందించారు. సంస్థ మరింత అభివృద్ధి చెంది రైతులకు, స్థానిక ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

ఆదివారం
జూలై 05 2026
కరీంనగర్



# నవ మహిళా సాధికార కేంద్రంలో మహిళలకు చెక్కుల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 4







నవ లిమిటెడ్ , పాల్వంచ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు విక్రయించడం గార్మెంట్ మేకింగ్ ద్వారా 277362/-వచ్చిన నగదు చెక్కులను యూనిట్ హెడ్ తెలంగాణ ఆపరేషన్ రేర్ అడ్మిరల్ ఎల్ వి శరత్ బాబు (వి) మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆ కుటుంబం ఎప్పుడూ ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి జి ఎమ్ హెచ్ ఆర్ ఏ శ్రీనివాస్ రెడ్డీ, సి ఎస్ ఆర్ సి హెచ్ శ్రీనివాసరావు ఆముద మహిళలు పాల్గొన్నారు.

# యస్‌డపిసి సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 4





సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌డపిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా 01.07.2026 నుండి నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్‌డపిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 56వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్‌డ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్‌డ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక అయిన యం.డి. భహబూబ్ అలీ, పి.లింగమూర్తి కు బహుమతి ప్రదానం గావించారు. సత్యసాయి సేవా ట్రస్ట్ అనాథ ఆశ్రమ పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, కె.రాజనర్సు, జూనియర్ ఇన్స్ పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజన కష్టాలు.. స్పందించని అధికారులు







-పూర్తయిన డైనింగ్ హాల్ ప్రారంభానికి నోచుకోక అవస్థలు

-జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 04 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 550 మందికి పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో డైనింగ్ హాల్ భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు వినియోగంలోకి రాకపోవడంతో విద్యార్థులు తరగతి గదుల్లోనే లేదా పాఠశాల మైదానంలో భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో విద్యార్థుల సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. వర్షం కురిసే సమయంలో బయట భోజనం చేయడం సాధ్యంకాక, తరగతి గదుల్లోనే కూర్చొని భోజనం చేస్తున్నారు. దీంతో పరిశుభ్రతతో పాటు విద్యా బోధన కూడా అంతరాయం కలుగుతోందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మన ఊరు -- మన బడి' పథకం కింద డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తయినప్పటికీ, నిర్మాణ బిల్లులు చెల్లించలేదనే కారణంతో కాంట్రాక్టర్ భవనాన్ని పాఠశాల యాజమాన్యానికి అప్పగించ కుండా తాళం వేసినట్లు సమాచారం. దీంతో పూర్తిగా సిద్ధంగా ఉన్న భవనం విద్యార్థులకు ఉపయోగప డకుండా ఉండిపోతోంది. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ, డైనింగ్ హాల్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురా వాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యను జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా వెంటనే డైనింగ్ హాల్‌ను పాఠశాలకు అప్పగించి వినియో గంలోకి తీసుకురావాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అభివృద్ధి పనులపై జడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ

-ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు వేగంగా పూర్తి చేయాలి

-నర్సరీ, డంపింగ్ యార్డు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, డ్రైనేజీ పనుల పరిశీలన

-విద్యార్థినులతో ముచ్చటించిన శేషాద్రి

ఆత్మకూరు జూలై 04,( తెలంగాణ పత్రిక):





మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి బి. శేషాద్రి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిధుల కొరత లేదని పేర్కొంటూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆత్మకూరులోని డంపింగ్ యార్డు, నర్సరీని సందర్శించిన ఆయన, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సరీలోని హోమ్‌స్టెడ్ మొక్కలను ఇంటింటికి పంపిణీ చేయడంతో పాటు అవెన్యూ ప్లాంటేషన్‌ను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. తిరుమలగిరిలో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను పరిశీలించి, దానిని సమర్థవంతంగా వినియోగించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి గణితశాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు.గూడెపహాడ్ గ్రామంలో నిర్మించిన డ్రైనేజీ, సోక్‌పిట్ పనులను పరిశీలించిన శేషాద్రి, డ్రైనేజీతో పాటు వర్షపు నీరు కూడా సోక్‌పిట్‌లోకి సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ మహేశ్వరి రాజు, కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసవి, గూడెపహాడ్ సర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, సుప్రియ, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 4



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ జె శ్రీనివాస రావు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి జిల్లా పర్యటన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవ్యవస్థకు చెందిన న్యాయాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమరేషన్ నమోదు పత్రాల గణాంకీకరణపై బీఎల్‌ఓలకు శిక్షణ

-ప్రతి ఓటరు ఫారం పూరించి బీఎల్‌ఓకు అందించాలి - ఎమ్మార్వో సురేష్



ఇల్లంతకుంట, జూలై 4, తెలంగాణ పత్రిక

ఓటర్ల జాబితా ఏనుమరేషన్ ప్రక్రియలో భాగంగా ఏనుమరేషన్ నమోదు పత్రాల గణాంకీకరణపై శనివారం ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారులతోపాటు బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ ప్రతి బీఎల్‌ఓ తన పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల నుండి ఏనుమరేషన్ నమోదు పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని తెలిపారు. నమోదు పత్రంలోని అన్ని నిలువు వరుసలు సరిగ్గా నింపిన అనంతరం వాటిని బీఎల్‌ఓ అనువర్తనంలో గణాంకీకరణ చేయాలని ఆదేశించారు.ఈ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రతి ఓటరు సహకరించాలని కోరారు. అందువల్ల ఓటర్లు ఏనుమరేషన్ నమోదు పత్రాన్ని సక్రమంగా పూరించి సంబంధిత బీఎల్‌ఓకు వెంటనే అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

# పీవీకే నెం.5 ఇంక్లైన్‌ను సందర్శించిన భూగర్భ గనుల జీఎం కె. యాదయ్య



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 4

కొత్తగూడెం ఏరియాలోని పీవీకే నెం.5 ఇంక్లైన్ భూగర్భ గనిని సింగరేణి భూగర్భ గనుల జనరల్ మేనేజర్ కె. యాదయ్య శనివారం సందర్శించి, గనిలో జరుగుతున్న ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతా ప్రమాణాలు, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనపై సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా గనిలోని వివిధ పనిస్థలాలను పరిశీలించిన ఆయన, భద్రతా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్యాలను నాణ్యతతో, సమయపాలనతో సాధించడంతో పాటు ఉత్పాదకతను మరింత పెంచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్మికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం గని నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, యంత్రాల పనితీరు, ఉత్పత్తి పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, పనుల్లో నాణ్యత, సామర్థ్యం పెంపునకు అవసరమైన సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం ఎం. గోవిందరావు, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పీవీకే నెం.5 ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, గ్రూప్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాసరావు, మేనేజర్ పి. రవికిరణ్, సేఫ్టీ ఆఫీసర్ అనిల్ సాగర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇంజనీర్ (ఈఎం) బి. శివరామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాకుతో పాడి గేదె మృతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల రోడ్డు మార్గం లో గంగమ్మ తల్లి ఆలయ సమీపంలో విద్యుత్ షాకు తో పాడి గేదె మృతి చెందింది. మండల కేంద్రానికి చెందిన ఈరవేణి పెద్ద నర్సింలు అనే రైతు పాడి గేదె మేతకోసం చెరువు గట్టు వెంబడి పోతుండగా గత నెల రోజుల క్రితం గాలి దుమారానికి స్థంబాలు విరిగి వైర్లు తెగి కింద పడిపోయాయని అధికారులు పట్టించు కొకపోవడంతో 50వేల రూపాయల విలువ గల పాడి గేదె మృతి చెందిందని బాధితులు కన్నీరు మున్నీరవుతూ తమను ప్రభుత్వం ఆడుకోవాలని కోరారు.

## డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్ సింగ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏరియా జీఎం ఎం. షాలేం రాజు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 4

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్‌వో) సిద్ధార్థ విక్రమ్ సింగ్‌ను యల్లందు గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించిన జీఎం షాలేం రాజు, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి కార్యక్రమాల అమలులో అటవీ శాఖ విశేష సేవలు అందించాలని కోరారు. అలాగే సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న హరితహారం, మొక్కల పెంపకం, గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను వివరించారు. అటవీ శాఖ సింగరేణి సంస్థల మధ్య పరస్పర సహకారంతో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, గనుల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కృషి చేయాలని ఇరువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు వి.కె.సి.ఎం. ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి




ముధోల్:04జూలై(తెలంగాణ పత్రిక )

నూతనంగా ఇండ్లు నిర్మించే వారు తప్పనిసరిగా గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని అష్ట గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్ అన్నారు.శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు గ్రామంలో నూతనంగా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న వారు విధిగా సరైన పత్రాలతో అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని పేర్కొన్నారు.వర్షాకాల దృశ్య సీజనల్ వ్యాధులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.పరిసరాలు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.రోడ్లపై భారీ వాహనాలు, పశువులను కట్టడం,అక్రమ నిర్మాణాలు, ట్రాక్టర్ కేజీ వెల్ నడపడం నిషేధించబడిందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి విధిగా ఇంటి పన్నును చెల్లించాలని కోరారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి , డి ఎ లు ఇవ్వాలి

-తపస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం ...



పాపన్నపేట, జులై 04(తెలంగాణ పత్రిక)

ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన 6 డిఏలు, పి ఆర్ సి ని వెంటనే ఇవ్వాలని తపస్ మండల నాయకుడు దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల ప్రకారం పాపన్నపేట తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డ్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తపస్ పాపన్నపేట నాయకులు బోయినీ రాజశేఖర్, తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు జిల్లా బాధ్యులు ప్రసాద్ రెడ్డి, తులసిరామ్, ప్రవీణ్ కుమార్, టి. నర్సింలు, ఉపాధ్యాయులు: శ్రీనివాస్,చంద్రశేఖర్ గౌడ్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, మనోజ్, రమేష్, ప్రభాకర్, నరేష్... తదితరులు పాల్గొన్నారు..

# మార్కెట్ షెడ్ నిర్మాణానికి హామీ ఇచ్చిన కెసిఆర్ కేటీఆర్ కొండూరి చిత్రపటానికి పాలభిషేకం

-కేసిఆర్ రైతు మార్కెట్ పేరిట నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటీఆర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ అదినాతన మార్కెట్ షెడ్డును మండల కేంద్రంలో ప్రజలకు వ్యాపారులకు ఎంతో ఉపయోగపడేలా డైలీ కూరగాయల మార్కెట్ షెడ్‌ను స్వంత నిధులతో నిర్మించి ఇస్తానని శుక్రవారం రోజున హామీ ఇవ్వడంతో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు షెడ్డు నిర్మాణ హామీకి సహకరించిన నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో మోడల్ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మించాలని ప్రస్తుతం వ్యాపారులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించిన కేటీఆర్, మార్కెట్‌ను 'కేసీఆర్ కూరగాయల మార్కెట్' పేరిట తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని ప్రకటించడం ఎంతో హర్షించ దగ్గ విషయమని ఈ మార్కెట్ నిర్మాణంతో కూరగాయల వ్యాపారులకు శాశ్వత వసతి, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అడగగానే స్పందించి మార్కెట్ నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్ కి బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్యార దేవరాజు, ఎగదండి స్వామి పిట్ట శ్రీమతి అక్క పెల్లి శిరీష చిలుక ప్రశాంత్, పార్టీ మండల అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు నాయకులు శివయ్య కిషన్ రావు వహీద్ మీను బాబు రమేష్ ధనరాజ్ ఆనందం బిక్షపతి శ్రీధర్ వికాస్ రమేష్ శ్రీనివాస్ దేవేందర్ నర్సింలు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# కోకో గేమ్ లో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించిన కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు

-క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యేం బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 4:(తెలంగాణ పత్రిక):-



నూకల చారిటబుల్ ట్రస్ట్ ఎన్ వి ఆర్‌డబిఎల్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ లో కేంద్రియ విద్యాలయం స్టూడెంట్స్ కి నెల రోజులు పాటు కోకో గేమ్ లొ శిక్షణ ఇచ్చిన తరువాత రాష్ట్రస్థాయి లో ఆడి మూడవ స్థానంలో విజయం సాధించిన క్రీడాకారులు. ఇందులో డిస్క్ త్రో లో బంగారు పతకం సాధించడం ఆర్ వినీత జాతీయస్థాయికి ఐదుగురు క్రీడాకారులు ఎంపికైన వారు కె . రూప, మధుబాను, లహరి, రియాజ్, అభి, సాయి, కావడం విశేషం. ఈ యొక్క క్రీడాకారులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సన్మానించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి ఎన్ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి ని అభినందిస్తూ వారి టీమ్ ని కూడా అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోదాల జానకి, యూత్ కాంగ్రెస్ వైఎస్ ప్రెసిడెంట్ గడగోజు అశోక్ చారి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోదాటి అనిల్, బోత్తలపాలం వార్డ్ నెంబర్ నామ రవీందర్, కోచులు సతీష్, గడగోజు అశోక్ చారి, నాగరాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొనడం జరిగింది. మరియు బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొనడం జరిగింది.

# రహదారుల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 4
తెలంగాణ పత్రిక




అభివృద్ధి పనుల్లో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి రహదారుల నిర్మాణంలో నాణ్యతతో పాటు గడువుకు ప్రాధాన్యం ఇవ్వాలి జిల్లాలో సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి జిల్లాలో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను సూచించారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ--వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు. బోనకల్, ఆల్లపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబీ ఎస్‌ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచన: అప్రమత్తంగా ఉండండి

-మంగపేట పోలీసుల హెచ్చరిక

మంగపేట, జూలై04(తెలంగాణ పత్రిక)

రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మంగపేట మండల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండల పోలీస్ శాఖ కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. వర్షాల సమయంలో ఎవరూ తడిచిన కరెంటు స్తంభాలను లేదా విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని, శిథిలావస్థలో ఉన్న పాత భవనాల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీసులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయటకు రావద్దని, వాహనాలపై ప్రయాణించేటప్పుడు వేగాన్ని నియంత్రించాలని, లేని పక్షంలో జారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా వాగులు, కాలువలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట ఎవరూ దాటడానికి ప్రయత్నించవద్దని, ఇది ప్రాణాపాయమని స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ సూచనలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు వెంటనే స్థానిక పోలీసులను లేదా సహాయక సిబ్బందిని సంప్రదించాలని కోరారు. మీ క్షేమమే మా బాధ్యతని మంగపేట పోలీసులు పేర్కొన్నారు.



# మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా

-విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
-ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
-డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్
-పెద్దగూడూరు మండల ఇంచార్జి బానోత్ దేవేందర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన డిఎస్ఎఫ్ఐ నేతలు





గూడూరు మండల ప్రతినిధి:- జులై 04.
(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల లలో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న ఫీజుల దోపిడీ పై, డి ఎస్ ఎఫ్ ఐ. తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. విద్యను ఒక పవిత్రమైన సేవగా చూడాల్సింది పోయి, లాభార్జనే ధ్యేయంగా వ్యాపారంగా మార్చిన కొన్ని విద్యాసంస్థల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్ వ్యాఖ్యానించారు. పెద్ద గూడూరు మండలంలోని డిఎస్ఎఫ్ఐ. ఇన్చార్జి బానోత్ దేవేందర్ ఆధ్వర్యంలో, మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏమ్ఓ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కింది డిమాండ్లను నెరవేర్చాలని పత్రికా ముఖంగా కోరారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనలను ఉల్లంఘించి, ప్రభుత్వం నిర్ణయించిన పరిమితి కంటే అదనంగా ఒక్క రూపాయి కూడా వసూలు చేసినా!, ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధించాలని, పాఠశాలల ఆవరణలోనే లేదా నిర్దేశిత దుకాణాలలో అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లను విక్రయిస్తూ.. తల్లిదండ్రులపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని, ఈ సిండికేట్ వ్యవహారంపై విద్యాశాఖ నిఘా ఉంచి, ఇటువంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడే స్కూల్ యాజమాన్యాలపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం.. ముఖ్యంగా ఏజెన్సీ (గిరిజన/వెనుకబడిన) మండలాల లోని ప్రైవేట్ పాఠశాలల్లో స్థానిక పేద, గిరిజన విద్యార్థులకు కచ్చితంగా 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలి. దీన్ని అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి, అర్హులైన ప్రతి విద్యార్థికి ఉచిత విద్య అందేలా చూడాలని, ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు కేవలం ఉత్తర్వులకే పరిమితం కాకుండా.. ప్రతి జిల్లాలో కలెక్టర్ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలి. లేనిపక్షంలో విద్యార్థుల, తల్లిదండ్రుల పక్షాన డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, అశోక్, సంజయ్, అంజన్న, ప్రకాష్, కార్తీక్, సుమన్, విజయ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి వేడుకలు

మేడ్చల్ జూలై 04 (తెలంగాణ పత్రిక)



పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం పోరాడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు గౌర్ల మధు కురుమ, కాంగ్రెస్ పార్టీ 297 డివిజన్ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు (చాపరాజు), 298 డివిజన్ అధ్యక్షుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మారెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బత్తుల శివ కుమార్ యాదవ్,కౌడే మహేష్ కురుమ,వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,బత్తుల మధుకర్ యాదవ్,నారెడ్డి రవీందర్ రెడ్డి,మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),సీనియర్ నాయకులు గోమారం బాల్ రెడ్డి,తొంట యాదయ్య,బొక్క రఘుపతి రెడ్డి,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, ఉదండపురం సత్యనారాయణ,పెగుడ శ్యాంరావ్,సద్ది ప్రకాష్ రెడ్డి,పానుగంటి మహేష్ కుమార్,ఆటో విజయ్,పత్తి శంకర్, తొంట సుధాకర్,పత్తి ఆంజనేయులు, శ్రీరాం రెడ్డి,గణేష్,వేముల రంజిత్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు మైల జీతయ్య కురుమ,గోపు నాగరాజు కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డా దంపతులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 4 తెలంగాణ పత్రిక

వైరా మండల పరిధిలోని రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసిన దొడ్డ వరప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా ఆయన సతీమణితో దంపతులను వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శనివారం ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయనతోపాటు, ఖమ్మం జిల్లా సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, డిసీసీ చైర్మన్ నూతి సత్యనారాయణ, ఏంఈఓ చావా శ్రీనివాసరావు హాజరయ్యారు, ఈ సందర్భంగా దొడ్డ వరప్రసాద్ రావు, ప్రమీల రాణి దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డ వరప్రసాద్ సుదీర్ఘకాలం పాటు విద్యాశాఖలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన సేవలు ఎంతో అభినందనీయం అన్నారు. ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందినప్పటికీ, భవిష్యత్తులో కూడా వారు సమాజానికి తమ వంతు సేవలు అందిస్తూ, శేషజీవితాన్ని ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అజాగ్రత్తగా స్కూటీ నడిపిన వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో 29.06.2026 నాడు రాత్రి 9 00 గంటలకు రేశం శ్రీనివాస్ రసమల్ల రమేష్ అను ఇద్దరు స్నేహితులు కేజీ టు పీజీ వద్ద మిర్చి బండి వద్ద ఆగి ఉండగా దమన్నపేట గ్రామానికి చెందిన అవునూరి శంకర్ కొడుకు యశ్వంత్ ఎలక్ట్రిక్ స్కూటీ పై అతివేగంగా అజాగ్రత్త గా నడుపుకుంటూ వచ్చి ఫిర్యాది యొక్క బండి కి టక్కర్ ఇచ్చి కింద పడిపోయాడు తన స్కూటీ రిపేర్ కి 5000 రూపాయలు ఇవ్వమని ఫిర్యాదిని బెదిరించగా మరుసటిరోజు యశ్వంత్ వాళ్ళ నాన్న అవునూరి శంకర్ ఫిర్యాది కి ఫోన్ చేసి తన కొడుకుని ఆసుపత్రిలో చూపించమని బెదిరించగా ఫిర్యాది బయపడి ఆసుపత్రి లో చూపించి బలవంతంగా 7816 బిల్లు కట్టారు మరుసటి రోజు అవునూరి శంకర్ మళ్ళీ ఫిర్యాదుకు ఫోన్ చేసి 10000 రూపాయలు ఇవ్వమని లేకుంటే కేసు పెడతా అని బెదిరించాడు అని ఫిర్యాదు చేయగా అతివేగంగా అజాగ్రత్త గా స్కూటీ నడిపి డబ్బులు ఇవ్వమని బెదిరించి ఇవ్వకుంటే కేసు పెడుతాను అని బెదిరించిన ఏ1అవునూరి శంకర్ ఏ 2 యశ్వంత్ ల పై కేసు నమోదు చేసి ఏ1 ఆవునూరి శంకర్ ని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు



## తాడికల్ పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా కీసర సంపత్



శంకర పట్నం, జులై 04,తెలంగాణ పత్రిక.

శంకరపట్నం మండలం తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)కు తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేసిన చైర్‌పర్సన్‌గా కీసర సంపత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు కీసర సంపత్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ, పారదర్శకంగా సేవలందిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు.

## మెట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్‌గా గాజుల మహేష్



శంకర పట్నం, జులై 04,తెలంగాణ పత్రిక.

శంకరపట్నం మండలం మెట్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) చైర్మన్‌గా గాజుల మహేష్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు గాజుల మహేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ, పారదర్శకంగా సేవలందిస్తామని గాజుల మహేష్ తెలిపారు. రైతులకు సకాలంలో అవసరమైన సేవలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## అర్చన కాలనీలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం



మేడ్చల్ జూలై 04 తెలంగాణ పత్రిక

మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ పూడూర్ డివిజన్ కిష్టాపూర్ అర్చన కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భక్తిశ్రద్ధలతో చండీ హోమంను నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం రెండవ రోజు భాగంగా చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ సంజయ శర్మ వైదిక బృందంతో శనివారం ఉదయం 8 గంటల నుండి కర్మణః పుణ్యాహా వాచనం ప్రతిష్ట విగ్రహ ఏకాశితి కలశ స్నపనం చండీ హోమము, భారీ ఎత్తున మహిళలు పాల్గొని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి దాన్యాదివాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 4 నుండి స్థాపిత దేవత హోమాలు ప్రతిష్ట దేవత మూలమంత్ర హోమాలు అనంతరం ఫలాదివాసం, పుష్పాదివాసం, శయ్యాధివాసం హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. నేటి ఉదయాత్ పూర్వము బ్రాహ్మి ముహూర్తం 3:30గంటల నుండి కర్మణః పుణ్యాహా వాచనం, గర్తన్యాసం, బీజన్యాసం, ధాతున్యాసం, 4:50 గంటలకు యంత్రస్థాపన నల్లపోచమ్మ పరివార, విగ్రహాల ప్రతిష్ట ప్రాణప్రతిష్ట దృక్ బలి, దిక్ బలి, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన సంప్రోక్షణ, శాంతి కళ్యాణం మహానైవేద్యం హారతి మంత్రపుష్పం ఆశీర్వచనం పండిత సన్మానం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద సంతర్పణ నిర్వహించబడుతుంది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తొంట యాదయ్య, బి జే పి సీనియర్ నాయకులు రాంచంద్రా రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దపాక సింగిల్ విండో నూతన చైర్మన్‌గా గోపగోని బసవయ్య

శంకర పట్నం, జులై 04,తెలంగాణ పత్రిక.



శంకరపట్నం మండల కేంద్రంలోని గద్దపాక గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) నూతన చైర్మన్‌గా శ్రీ గోపగోని బసవయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. బసవయ్య నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందుతూ రైతులకు మెరుగైన సేవలు అందించి, వ్యవసాయ రంగ పురోగతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: జిల్లా తపస్ మహిళా ప్రధాన కార్యదర్శి రేఖ

-వెల్దుర్తి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 04 (తెలంగాణ పత్రిక):

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జిల్లా తపస్ మహిళా ప్రధాన కార్యదర్శి రేఖ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వెల్దుర్తి తహసీల్దార్ విజయలక్ష్మికి ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రేఖ మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నూతన పీఆర్సీని ప్రకటించి తక్షణమే అమలు చేయాలని కోరారు. అలాగే సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతపస్ మండల అధ్యక్షుడు పోచయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగడ్డ తాండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

-సర్పంచ్ చందర్ నాయక్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం
-సేవాలాల్ మహారాజ్ ఆశయాలను అనుసరించాలని పిలుపు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 04 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల పరిధిలోని పెద్దమ్మగడ్డ తాండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శనివారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందర్ నాయక్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సేవా భావం, ఐక్యత, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆలయం నిర్మాణం పూర్తయితే తాండా ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు.తాండా ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండా పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## ప్రజల సమస్యలు పక్కనబెట్టి ప్రతిపక్షాలపై దృష్టి పెట్టింనా కాంగ్రెస్ దొంగ పాలన..!

-ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేతా కండే సుధాకర్ ఫైర్..!

ఆళ్లపల్లి// తెలంగాణ పత్రిక ప్రతినిధి// జులై4



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలను పక్కనబెట్టి ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని భీమదేవరపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కండే సుధాకర్ తీవ్రంగా మండిపడ్డారు. మాజీ ఐపీఎస్ అధికారి, గురుకులాల మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గించడం ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ--- ఐపీఎస్ అధికారిగా, విద్యా రంగ సంస్కరణల కోసం కృషి చేసిన ప్రవీణ్ కుమార్ పదవీ విరమణ తరువాత కూడా ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి భద్రత తగ్గించడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ భార్యను కూడా నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వం తన కక్ష రాజకీయాలను మరోసారి బయటపెట్టిందని ఆయన ఆరోపించారు. ప్రజల్లో తిరిగే ప్రతిపక్ష నాయకుడి భద్రతపై ఇలా నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు ఏవైనా అపాయం జరిగితే దానికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు ఎంత చేసినా ప్రజాస్వామ్యంలో ప్రజలే తుది నిర్ణేతలని ఆయన స్పష్టం చేశారు. వెంటనే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను యథాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో చెరువు కాలువల్లో పూడిక తొలగింపు

-ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పుల్సం సురేష్ చొరవతో

గంగారం మండల ప్రతినిధి:- జూలై 04.
(తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల పరిధిలోని పందెం గ్రామపంచాయతీ చెరువు కాలువలో గత కొంతకాలంగా మట్టి, ఇసుక పేరుకుపోవడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. నీరు సరిగా వెళ్లకపోవడంతో వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ట్రస్ట్ బోర్డ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పుల్సం సురేష్ తన సొంత ఖర్చులతో, జేసీబీ యంత్రాలను రప్పించి కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించే పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పుల్సం సురేష్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ, సీతక్క ఆదేశాల మేరకు, "రైతు సమస్య అంటే అది ప్రజా పాలన ప్రభుత్వ సమస్య. ప్రభుత్వం నిధులు విడుదల చేసేలోపు పంట దెబ్బతింటుంది. అందుకే సీతక్క ఆదేశాల మేరకు ముందుగా మేమే ముందుకు వచ్చి కాలువలను శుభ్రం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని కాలువల్లో కూడా పూడిక తొలగిస్తాం" అని, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పుల్సం సురేష్ తెలిపారు. ట్రస్ట్ బోర్డ్ చొరవను స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ.. అభినందించారు."ముసలమ్మ ట్రస్ట్, సురేష్ అన్న లేకపోతే మా పంటలు నష్టపోయేవని, ఇప్పుడు కాలువ శుభ్రం కావడంతో నీరు సాఫీగా పొలాలకు వెళ్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ మెంబర్ గుంట అరుణ సూర్యం, నర్సింగరావు, బుచ్చి రాములు, పవన్ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడు రోశయ్య - జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 4 తెలంగాణ పత్రిక




సుదీర్ఘ రాజకీయ అనుభవంతో విశిష్ట సేవలందించిన మహానేత రోశయ్య అని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి మాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య జయంతి సందర్భంగా శనివారం నివాళులు అర్పించిన కలెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు అని అన్నారు. ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కొణిజేటి రోశయ్య గుంటూరు లో జన్మించారని, హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు. 1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య, మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు, భవనాలు.రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## కష్టం వస్తే చాలు మేము ఉన్నాం అంటు భరోసాగా నిలిచిన తోటి స్నేహితులు

-స్నేహితుని కి ఆపద అంటే అండగా నిలుస్తున్న 2008- 09 లో పదవతరగతి చదివిన విద్యార్థులు..
-కొండూరు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల ఐక్యత చూసి ఔరా అంటున్న గ్రామస్థులు..

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి
పున్నం సారయ్య :



కష్టం వస్తే మేమున్నామంటూ బాల్య స్నేహితులు చాటుకున్న మానవత్వం అందరికీ ఆదర్శంగా నిలిచింది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామానికి చెందిన రాపాక రోజా తండ్రి రాపాక ఉప్పల్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రోజా బాల్య స్నేహితులు (2008-09 విద్యాసంవత్సరం పదవ తరగతి తోటి విద్యార్థులు) వెంటనే స్పందించారు.తమతో పాటు చదువుకున్న స్నేహితురాలి కుటుంబానికి భరోసా కల్పించేందుకు తోటి విద్యార్థులంతా కలిసి ముందుకు వచ్చారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు సహాయంగా ?25,000 (ఇరవై ఐదు వేల రూపాయల) నగదును రోజా కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ:

"చదువుకునే రోజుల్లో కలిసి నడిచిన జ్ఞాపకాలు, స్నేహం ఎప్పటికీ విడిపోవు. మా స్నేహితురాలు రోజా కుటుంబానికి వచ్చిన కష్టం మా కుటుంబానికి వచ్చినట్టే భావించాం. 2008- 09 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి చదువుకున్న వారి కుటుంబంలో ఎలాంటి సంఘటన జరిగిన మీకు మేము ఉన్నామంటూ ఆర్థికపరమైన మరియు ఉద్యోగపరమైన విషయాలలో భరోసా కల్పిస్తూ 2016 నుండి ఒకరికి ఒకరుగా తోడుంటూ ఐక్యమత్యమే బలం అంటూ ముందుకుసాగు తున్నామని తెలిపారు..అందులో భాగంగానే తమ తోటి విద్యార్థినీ గన్నారం గ్రామస్తురాలు రోజా కు సైతం ఈ చిన్న ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. తోటి స్నేహితులతో కలిసి అందించిన సహాయం రోజా కుటుంబ సభ్యులకు వారి బాధను పూర్తిగా దూరం చేయలేకపోయినా, అధైర్యపడకుండా అండగా ఉంటామనే నమ్మకాన్ని ఇస్తుందని ఆశిస్తు న్నాం."ఆపద సమయంలో స్పందించి, పాత జ్ఞాపకా లను, స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ తోటి స్నేహితు రాలికి అండగా నిలిచిన 2008-09 టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులపై గన్నారం గ్రామ ప్రజలు మరియు పలువురు మేధావులు ప్రశంసల జల్లు కురిపిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో సదరు బ్యాచ్‌కు చెందిన పలువురు తోటి విద్యార్థులు, స్నేహితులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో మెడికల్ డిస్పెన్సరీ ప్రారంభం

-న్యాయవాదులు, సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

కొత్తగూడెం, జూలై 4 (తెలంగాణ పత్రిక):






జె. శ్రీనివాసరావు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసిన ఈ డిస్పెన్సరీ ద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు కోర్టుకు వచ్చే ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో జీ. ప్రేమలత, మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్ణాటి కవిత, న్యాయమూర్తులు వెంకట హైమ పూజిత, కే. సాయిశ్రీ, బి. రవికుమార్, వి. శివ నాయక్, ఏ. దుర్గ భవాని పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి తుక్కారామ్ రాథోడ్ తన వైద్య బృందంతో కలిసి కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ మురళీధర్, కాటూరి సంజీవరావు, జి. మహేష్, సంధ్య, ఉమా, నాగరాజు, మల్లెల ఉషారాణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్‌తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్


ఓదెల జులై 04 తెలంగాణ పత్రిక





శనివారం ఓదెల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజన సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు మంచి విద్యను అందించాలని సూచించారు అదేవిధంగా పాఠశాలలో పిల్లల అధికంగా హాజరయ్యే విధంగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు అదేవిధంగా పిల్లల ఆదర్శ శాతాన్ని పెంచేందుకు తప్పకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా పాఠశాలలో అన్ని వసతులు యోగా డిజిటల్ క్లాసులో భోజనం చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు హెడ్మాస్టర్ పద్మ సిద్దయ్య శోభ మరియు ఆయలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలి


-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
-చిన్న జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు
-ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావాలి
-రైతులకు తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు పంపాలి
-యూరియా సకాలంలో అందించి దుర్వినియోగాన్ని అరికట్టాలి
-ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలి
-సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే, యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టాలి
-ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి
-తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదు
-వీబీజీఆర్ఏఎంజీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-04 ( తెలంగాణ పత్రిక )

వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధన దిశగా కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,చిన్న జిల్లాలు ఉండడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, చిన్న సమస్యలు కూడా అధికారుల దృష్టికి వస్తాయని తెలిపారు. చిన్న జిల్లాల్లో ఐఏఎస్ అధికారులు అద్భుత ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రతి జిల్లా రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా తనదైన అజెండాతో ముందుకు సాగాలన్నారు. సమష్టి కృషితో వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాల్లో ఎదురయ్యే ఏ సమస్యనైనా ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.వర్షపాతం పరిస్థితులను సమీక్షిస్తూ కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇప్పటివరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో రెండు జిల్లాల్లో అధిక వర్షపాతం, 19 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 11 జిల్లాల్లో లోటు వర్షపాతం, ఒక జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదైందన్నారు.రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందుతున్న నేపథ్యంలో రైతుల మొబైల్ నంబర్లు ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, ప్రతి రైతుకు తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు, వర్షపాతం వివరాలు, వాతావరణ హెచ్చరికలు ఎస్ఎంఎస్‌ల ద్వారా నిరంతరం పంపించాలని ఆదేశించారు.రైతులకు అవసరమైన యూరియా నిల్వలు రాష్ట్రంలో తగినంతగా ఉన్నాయని, ప్రతి రైతుకు అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో యూరియా అందేలా చూడాలని సూచించారు. యూరియా వృథా కాకుండా, అవసరానికి మించి వినియోగించకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వం బోనస్ అందిస్తున్న ఏడు రకాల సన్న వరివంగడాలపై రైతులకు స్పష్టమైన సమాచారం చేరేలా చూడాలని, ఆయా వంగడాల విత్తనాలు ప్రతి మండలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి సాగు విస్తీర్ణాన్ని ప్రణాళికాబద్ధంగా తగ్గిస్తూ కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. పట్టణాలు, నగరాలకు సమీపంలోని రైతులు కూరగాయల సాగు చేపట్టేలా ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.కాలానుగుణ వ్యాధుల నివారణకు జిల్లా స్థాయిలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో వెంటనే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. యాంటీ లార్వా కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని, ప్రతి శు క్రవారం అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గురుకులాలు, హాస్టళ్లలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాల్లో ప్రతిరోజూ సీజనల్ వ్యాధుల నివేదికలను సమీక్షిస్తూ అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణుల జాబితాను ముందుగానే సిద్ధం చేయాలని, వారిని ఆరోగ్య సిబ్బంది నిరంతరం ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల నుంచి పట్టణాలు, నగరాలు, గ్రామాలకు బల్క్ తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలు సమన్వయంతో ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే నివారించాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైనదని, ప్రాజెక్టుల్లో కనీస నీటి మట్టం కొనసాగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన వీబీజీఆర్ఏఎంజీ (ఎదీ+=ూవీ+) పథకాన్ని అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో చేపట్టే తాగునీటి పనులకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమంపై మంత్రివర్గం సమగ్ర సమీక్ష నిర్వహించిందని, ప్రస్తుతం ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలలో భాగమయ్యారని తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం, అల్పాహారం తీసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, దీంతో నాణ్యత నియంత్రణ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కల్పన, రెవెన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య, సురేష్, ఇన్‌ట్రా ఈఈ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జూలై 8న జాబ్ మేళా నిర్వహణ

-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక )



జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 8 బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐడి ఓ సీ , మొదటి అంతస్తు, రూమ్ నెం. 233, పెద్దకాల్వల, పెద్దపల్లిలో గల జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, అందులో సేల్స్ ఎగ్జిక్యూటివ్ - 60, ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ - 4, హెచ్ఆర్ - 2, ఆఫీస్ బాయ్ - 1 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల పని ప్రదేశం పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉంటుందని పేర్కొన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా డిప్లొమా,ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు బీఎస్సీ అగ్రికల్చర్, హెచ్ఆర్ఉద్యోగాలకు ఎంబీఏ (మార్కెటింగ్) లేదా హెచ్ఆర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన కోర్సులు, ఆఫీస్ బాయ్ పోస్టుకు పదో తరగతి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జూలై 8న ఉదయం 11 గంటలకు అప్‌డేటెడ్ బయోడేటా విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు జిరాక్స్, అనుభవ పత్రాలు (ఉన్నట్లయితే) వెంట తీసుకుని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (ఐడి ఓ సీ ), మొదటి అంతస్తు, రూమ్ నెం. 233 పెద్దకాల్వల, పెద్దపల్లిలో గల జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ఒక ప్రకటనలో తెలిపారు.

# జూలై 8న అతిథి ఉపాధ్యాయుల నియామకానికి ఇంటర్వ్యూలు

-కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ అంజలి

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక )

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి అతిథి ఉపాధ్యాయుల నియామకానికి ఇంటర్వ్యూలు, డెమో నిర్వహించనున్నట్లు మహాత్మా జ్యోతిబా పూలే ఎడ్యుకేషనల్ సొసైటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ అంజలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ నియామకాల ద్వారా పిజిటి, టిజిటి, ఇంగ్లీష్ బయో సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ ,సోషల్, జువాలజీ, కామర్స్, కెమిస్ట్రీ ,సివిక్స్ ,బోటనీ, ఎకనామిక్స్, బిఎస్సి నర్సింగ్, సబ్జెక్టులకు బోధించడానికి అర్హులైన మహిళ అభ్యర్థులు పీజీ, బీఎడ్ పూర్తి చేసి ఉండాలని, మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 08న ఉదయం 10 గంటలకు తిమ్మాపూర్ మండలంలోని ఎల్.ఎమ్.డి కాలనీలోని జ్యోతిబా పూలే బాలికల పాఠశాలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ షాకు తో మహిళా మృతి



మాడుగులపల్లి//నల్గొండ//జూలై 4:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంనికి ఆమ్లెట్ అయినా చింతలగూడెం లో శనివారం విద్యుత్ షాక్ గురై మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది పూర్తి వివరాలోకి వెళ్లగా మాడుగులపల్లి మండలం కి చెందిన కోలగట్ల జాన్ రెడ్డి భార్య ఆండాలమ్మ, వయస్సు 65సంలు, శనివారం ఉదయం సుమారు 8:30 గంటలకు తన ఇంట్లో ఉన్న కరెంటు మోటార్ ను ఆన్ చేయబోగా అకస్మాత్తుగా ఎడమ చేతికి కరెంట్ షాక్ తగిలి మోటర్ పై పడి అక్కడికక్కడే చనిపోయింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇట్టి విషయంలో మృతురాలి భర్త అయినా జాన్ రెడ్డి ఫిర్యాదు మేరకు మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి కుమార్తె కుమారుడు సంతానంగా కలరు.

# భూ భారతి పోర్టల్ ద్వారా రైతుల్లో ఆందోళన..!

-పోర్టల్ అప్డేట్ ద్వారా రిజిస్ట్రేషన్ లావా దేవిలా నిలిపివేత..??
-గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రైతుల ఇబ్బందులు.!




తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి, జులై 04,

తెలంగాణ రాష్ట్రం మొత్తంలో గత వారం రోజులా నుండి భూ భారతి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ లావా దేవిలు ఆగిపోవడం ఎంతో పెద్ద సమస్యగా మారిపోయింది. సర్వర్ రాకపోవడం, వచ్చిన పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్ లు కాకపోవడం లాంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. కావున రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం రాష్ట్రం మొత్తం పెద్ద సమస్యగా మారిపోయింది. కావున దీని వలన రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ పైన కూడా గండి పడిందని అని చెప్పవచ్చు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన, ధరణి వలన రిజిస్ట్రేషన్లో భారీ భద్రతా లోపాలు, అక్రమాలు వెలుగుచూశాయి. కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక దీనిపై ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. పోర్టల్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఉన్నట్టు గుర్తించి దాని స్థానంలోనే ప్రభుత్వం "భూ భారతి"పోర్టల్ ని ఎంతో ప్రతిష్టత్మకంగా అలోచించి తీసుకోరావడం జరిగింది. కావున ధరణి పోర్టల్ లో భద్రతా లోపాలు–అక్రమాలు రాత్రికి రాత్రే కోట్ల రూపాయల విలువైన భూముల హక్కులను అక్రమార్కులు మార్చేయడం, సర్వే నంబర్లు లేని భూములకు కొత్తవి సృష్టించడం వంటి సైబర్ నేరాలు లాంటివి ధరణి పోర్టల్ పైన ఆరోపణలు జరిగాయి. కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి పోర్టల్లో సాంకేతిక మొరాయింపు డాటా మైగ్రేషన్ పాత రికార్డులు 'ప్రాసెసింగ్' లోనే ఉండిపోవడం, సర్వర్ డౌన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు,స్లాట్ బుకింగ్స్ స్తంభించిపోయాయి. అందువలన యాజమాన్య వివరాల ఆలస్యం దస్త్రాలు అప్‌లోడ్ చేయడంలో ఇబ్బందులు,ఎడిట్ ఆప్షన్ లోపాలు,యాజమాన్య వివరాలు సకాలంలో అప్‌డేట్ కాకపోవడమే సర్వర్ రాకపోవడానికి ప్రధాన కారణం అని ప్రభుత్వ అధికారులు తెలియచేస్తున్నారు. కనుక కొన్ని సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు మాటలను నమ్మొద్దని అటు ప్రభుత్వం,ఇటు అధికారులు అంటున్నారు. కావున రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,వచ్చే వారం లోపు యాదవిధిగా భూ భారతి పోర్టల్ పనిచేస్తుందని సంబంధించిన ప్రభుత్వ భూ భారతి పోర్టల్ అధికారులు మరియు స్థానిక మండల రెవెన్యూకు సంబంధించిన అధికారులు తెలిపారు.

# ఔటర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

-రెడీమిక్స్ లారీ ని ఢీ కొట్టిన ఇన్నోవా క్రిష్టా కారు
-బీటెక్ విద్యార్థి మృతి.
-శంషాబాద్ పెద్ద గోల్కొండ వద్ద ఘటన.
-మృతుడు కరీంనగర్ వాసి





రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 04 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్ పెద్ద గోల్కొండ వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లాకు చెందిన బైరెడ్డి సావంత్ రెడ్డి నగరంలో ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ గీతం యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. శుక్రవారం నాడు రాత్రి 9 గంటల సమయంలో హాస్టల్లో తనతో పాటు ఉంటున్న స్నేహితుడు సాయి రెడ్డి అనే వ్యక్తి వద్ద ఉన్నా ఇన్నోవా క్రిష్ట కారుని తనకి చెప్పకుండానే కారును తీసుకొని వెళ్ళాడు శనివారం నాడు తెల్లవారుజామున 3 గంటల సమయంలో పెద్ద గోల్కొండ వద్ద అతివేగంగా వెళ్తు తన ముందు వెళు న్నా రెడిమిక్స్ వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది డ్రైవింగ్ చేసిన బైరెడ్డి సావంత్ రెడ్డి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కూటింబికుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# వర్షానికి కూలిన పెంకుటిల్లు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 4



రాత్రికురిసిన వర్షానికి చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తుపాకుల శ్రీనివాస్ పెంకుటిల్లు రాత్రి కుప్పకూలిపోయింది. ఇంట్లో ఉన్న వంట సామాగ్రి, బియ్యం, నిత్యవసర వస్తువులు పాడైపో యాయి. శ్రీనివాస్ కుటుంబం నిరాశలయ్యారు. బాధిత కుటుం బాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అలాగే ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరి చేయాలని కోరారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో 'క్యాన్సర్ కేర్' అవగాహన కార్యక్రమం




జగిత్యాల, జూలై 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ కేర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కంపెనీ క్లస్టర్ హెడ్ ప్రసాద్ రెడ్డి సలహా సూచనాల మేరకు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉద్యోగులు లెంకల శ్రీకాంత్ ఆవునూరి మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల క్యాన్సర్ మహమ్మారి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్యాన్సర్ రావడం వల్ల రోగితో పాటు ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని అందుకే సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. క్యాన్సర్ బారిన పడిన వారు సరైన వైద్యం తీసుకుంటూ మంచి పోషకాహారం తినాలని ప్రతి రోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్య నియమాలు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా మద్యపానాన్ని పూర్తిగా మానేయాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ వల్ల వచ్చే ఆర్థిక నష్టాల నుండి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 'సంపూర్ణ క్యాన్సర్ కేర్ సురక్ష' అనే అద్భుతమైన పాలసీని అందుబాటులోకి వచ్చిందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాగార్జునసాగర్ ముంపు భూమి బాధితులకు న్యాయం చేయాలి

-కబ్జాదారుల వల్ల అన్యక్రాంతమవుతున్న సర్వేనెంబర్ 826, 1113, 842, 430 భూములను కాపాడాలి
-ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 4:(తెలంగాణ పత్రిక):-



దామరచర్ల మండల వ్యాప్తంగా భూ బకాసురుల వల్ల చెరువులు గుట్టలు కుంటలు అసైన్డ్ ఫారెస్ట్ డి ఫారెస్ట్ ఇతర అన్ని రకాల భూములను కబ్జాదారులు కబ్జా చేసుకుని రియల్ ఎస్టేట్ తో అక్రమ వ్యాపారం చేసుకుంటున్నా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. దామరచర్ల మండలంలోని రాజగట్టు గ్రామం పంచాయతీకి చెందిన నాగార్జున సాగర్ ముంపు బాధితుల భూములను కాపాడాలని వారికి పట్టాలు ఇవ్వాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పాల్గొని ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 40సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 826, 1113 లో పునరావాసం చట్టం కింద రాజగటులో భూములు ఇచ్చారని అన్నారు. ఇట్టి భూములను కొంతమంది సాగు చేసుకుని జీవనం గడుపుతుండగా మరి కొంతమంది భూములను అలాగే ఉంచుకున్నారు. ఇట్టి భూములపై కన్ను వేసిన మండల భూకబ్జాదారులు అక్రమంగా 1970 రికార్డులను తారుమారు చేసి డి ఫామ్ పట్టాలు లేకుండానే ముంపు బాధితుల భూములను అక్రమంగా ఆక్రమించుకొని బాధితులను బెదిరిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి దామరచర్ల మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మండలానికి చెందిన కొంతమంది భూకబ్జాదారులు రాజకీయ అండదండలతో నాగార్జునసాగర్ ముంపు బాధితుల భూములను సర్వేనెంబర్ 826, 1113, 842,430, ఇతర ఫారెస్ట్ భూములు అక్రమంగా ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చుకొని బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా భూములను కబ్జా చేసుకుని రికార్డులను తారుమారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధితులకు నిజమైన లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి న్యాయం చేయలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, సీనియర్ కామ్రేడ్స్ భూ బాధితులు గజ్జల లక్ష్మీ, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జమ్ముల కోటయ్య, భాగం శేషయ్య, తావూరియా సైదా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అమలు

-ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాలల సమీక్షలు నిర్వహించాలి
-ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక )



జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యా ప్రమాణాల పెంపునకు పటిష్టమైన కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం నిర్వహించిన ప్రాథమిక ఉపాధ్యాయుల డీఆర్పీ బృందం సమీక్ష సమావేశంలో, గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రాథమిక స్థాయి విద్యార్థుల తరగతి వారీ అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, పాఠశాల స్థాయి సమీక్షలను క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు అధికంగా ఉన్న ఐదు ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను ప్రతి నెల సమీక్షిస్తూ, అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, విద్యా ప్రమాణాల పెంపు, సమర్థవంతమైన బోధన, అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరిచే దిశగా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి శారద, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) షేక్, అలోకిట్ పర్యవేక్షకులు, ప్రాథమిక స్థాయి డీఆర్పీ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 80వ, వర్ధంతి వేడుకలు

-దొడ్డి కొమురయ్య ఆశయాలను భావితరాలను చాటి చెప్పాలి

గూడూరు మండల ప్రతినిధి:- జులై 04.
(తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో శనివారం రోజున దొడ్డి కొమురయ్య 80వ, వర్ధంతిని వేడుకను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను భావితరాలకు అందించాలని విగ్రహ కమిటీ అధ్యక్షుడు కుండే కిషన్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మానుకోట జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ హాజరైనారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈసందర్బంగా కుండే కిషన్ మాట్లాడారు. దొడ్డి కొమురయ్య అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఆయన త్యాగం తెలంగాణ ప్రజలకు స్పూర్తిదాయకమని, సామాజిక న్యాయం, రైతుల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో గూడూరు మేజర్ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండల ఉపేందర్, గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, రిటైర్డ్ ఎంఈఓ. చీర బిక్షపతి, వైస్ ఎంపీపీ అరె వీరన్న, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, చీరబోయిన కుమార్, గూడూరు మండల మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన మల్లేష్ యాదవ్, మహబూబాబాద్ జిల్లా ఎం సి పి ఐ (యు) ప్రధాన కార్యదర్శి నూకల ఉపేందర్, మండల శ్రీనివాస్, నూకల సురేందర్ యాదవ్, కన్నెబోయిన వెంకన్న, మండల కొమురయ్య, మంగ చేరాలు, కుండే బీరయ్య, దూడ మల్లయ్య, మండల సుధాకర్, గ్రామ అధ్యక్షుడు కర్రే యాకయ్య, కోరే కుమార స్వామి, కుండే పవన్, కాలే కుమార స్వామి, కోరే దేవేందర్, చౌట చేరాలు, మంగ కుమార స్వామి, దయ్యాల అనిల్, పోతారాజు రవి కుర్మ, మంగ కుమార స్వామి, మంగ లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండపేట ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఆలయాన్ని సందర్శించి స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.

ఊర్కొండ జూలై 04(తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. అధికారుల పగడ్బందీ ఏర్పాట్లతో సీఎం ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది. ఆలయ అధికారులు సీఎంకు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. దర్శన అనంతరం స్థానిక ఎమ్మెల్యే , పాలక మండలి సభ్యులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీలను పరిశీలించి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం 20 ఏళ్ల తన రాజకీయ ప్రస్తానాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ ముఖాముఖిగా సీఎం ఆత్మీయ క్షణాలను గడిపారు. సీఎం పలకరింపుతో ఆనాటి నాయకులు , కార్యకర్తలు ఆనందోత్సవంతో మునిగిపోయారు. అనంతరం మిడ్జిల్లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మంత్రులు జూపల్లి భాస్కరరావు, వాకిటి శ్రీహరి, పార్లమెంటు సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యేలు , వంశీకృష్ణ,కసిరెడ్డి నారాయణరెడ్డి ,రాజేష్ రెడ్డి, ఆలయ చైర్మన్ మనోహర్ రెడ్డి, సర్పంచ్ రషీద్, కాంగ్రెస్ నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి, పాలకమండలి సభ్యులు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కామారం తండాలో తడి పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం

-మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 4



చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలనుసారంగా గ్రామంలో తడి పొడి చెత్త ప్రత్యేక శానిటరీ చెత్త పై కామారం తాండ సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పాలకవర్గంతో కలిసి అవగాహన కార్యక్రమం తో పాటు డోర్ స్టిక్కర్లను రిలీజ్ చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిరోజు నాలుగు రకాల చెత్తను వేరువేరుగా చేయాలని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, ఉప సర్పంచ్ విజయ, వార్డ్ మెంబర్లు, మోహన్, చందర్, సుభాష్, సోనియా, సుశీల, శాంతి, గ్రామస్తులు గోపాల్, నరేష్, బానోత్ మోహన్,తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**-జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక )



మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తెలిపారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి ,కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్ మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడా బాబుల భూకుట్రకు బక్క రైతులు బలి

**-హైకోర్టు ఆదేశాలకూ పట్టింపులేదా?.. కోర్టు ధిక్కరణ నోటీసుల తర్వాత రైతులపైనే క్రిమినల్ కేసులా?**

దమ్మపేట, తెలంగాణ పత్రిక జూలై4



దమ్మపేట మండలం నల్లకుంట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 273/1లో ఉన్న అసైన్డ్ భూముల వివాదం తీవ్ర సంచలనంగా మారింది. దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద రైతుల భూములపై కొందరు ప్రభావశీలులు కన్నేశారని, న్యాయం కోరితే తమపైనే అక్రమ కేసులు నమోదు చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధిత రైతులు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. 1975లో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన ఈ అసైన్డ్ భూముల్లో అప్పటి నుంచి రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గతంలో దమ్మపేట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి తమ కుటుంబ భూమిని ప్రభుత్వానికి అందించిన వారే ఇప్పుడు అదే పోలీసు వ్యవస్థ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. 2010లో అప్పటి సబ్‌కలెక్టర్ పౌసమి బసు సమర్పించిన నివేదికలో కబ్జాదారుల పత్రాలు చెల్లవని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ప్రభావశీలుల అండతో భూములను ఆక్రమించుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రైతులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఒక రాజకీయ నాయకుడి బంధువును ముందుంచి భూదందా నడిపిస్తున్నారని, సంబంధిత అధికారులు కూడా ఒత్తిళ్ల కారణంగా న్యాయం చేయలేకపోతున్నారని తెలిపారు. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో డబ్ల్యూ.పీ. నం. 31912/2025లో స్పష్టమైన ఆదేశాలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు పంపిన అనంతరం కక్షసాధింపు ధోరణితో జూలై 2న తమపైనే హడావుడిగా క్రిమినల్ కేసులు నమోదు చేశారని వారు పేర్కొన్నారు. భూముల కోసం జరుగుతున్న పోరాటంలో వేధింపులు, బెదిరింపులు తట్టుకోలేక కొందరు రైతులు గుండెపోటుకు గురై మృతి చెందినా ప్రభుత్వ పెద్దలు స్పందించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులకు ఒక న్యాయం, పేద రైతులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. "మా ప్రాణాలు పోయినా ఈ మట్టిని వదిలిపెట్టం. ఈ భూదందా నుంచి మమ్మల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వెంటనే జోక్యం చేసుకుని భూదందాను అడ్డుకోవడంతో పాటు మాపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి" అని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# పుప్పాలగూడ లో కమ్యూనిటీ హాల్, అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 04 తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్రంలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందినదని నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం కూడా సహకరిస్తుందని, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో శనివారం నాడు నార్సింగి, మణికొండ పరిధిలో రూ.2.95 కోట్ల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. నార్సింగిలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక కమ్యూనిటీ హాల్‌ను, వార్డు నెం.127 పరిధిలోని మణికొండ మండలం పుప్పాలగూడ గ్రామం నెమలి నగర్‌లో రూ.65 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను 30 లక్షలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. చిన్నారులకు మెరుగైన విద్యా, పోషకాహార సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అభివృద్ధి పథకాలు ఇంటికీ చేరేలా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలోముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ ప్రవళిక కిరణ్, ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీకులాల ముద్దుబిడ్డ సల్లూరి సతీష్ కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఎన్నిక

వాజేడు, తెలంగాణ పత్రిక జులై 4.

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మారుమూల ప్రాంతమైన అయ్యవారిపేట గ్రామానికి చెందిన. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సల్లూరి సతీష్ ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించారు .అనంతరం సీతక్క చేతుల మీదగా ఆర్డర్ కాపీ అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సల్లూరి సతీష్. నిరంతరం కృషి చేశారు ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా నూతన ఎస్సీ సెల్ కార్యదర్శి సల్లూరి సతీష్ మా ట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు, కార్యకర్తలకు మరియు తనను ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాజేడు మండలంలోని మారుమూల ప్రాంతంలో నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో కీలక పాత్ర వహిస్తున్నందుకు గాను నాకు జిల్లా స్థాయిలో గుర్తింపు ఇచ్చి ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించారు ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధికి విశేష కృషిచేస్తానని ప్రజా సేవా చేస్తూ మానవ దృక్పథంతో, నీతి నిజాయితీతో కాంగ్రెస్ పార్టీపట్ల అంకితభావంతో పని చేస్తానని అన్నారు.



# ములకల ప్రశాంత్ కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా ఎన్నిక

**-బలుసుపాటి నరసయ్య ములుగు జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గా ఎన్నిక**
**-నూతనంగా నియమితులైన ప్రశాంత్ కి, బలుసుపాటి నర్సయ్య కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**-మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆర్డర్ కాపీ అందజేత**



వాజేడు/ జూలై 4(మనప్రగతి )

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చింతూరు గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ములకల ప్రశాంత్ ను వాజేడు మండల చైర్మన్ గా,బలుసుపాటి నరసయ్య ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్సీ జనరల్ సెక్రెటరీ, నియమించారు.అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆర్డర్ కాపీ అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా నూతన ఎస్సీ సెల్ చైర్మన్ ములకల ప్రశాంత్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్టానానికి జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు, కార్యకర్తలకు, మరియు మాపై ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాజేడు మండలంలోని మారుమూల ప్రాంతంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో కీలక పాత్ర వహిస్తున్నందుకు గాను మాకు జిల్లా, మండల స్థాయిలలో గుర్తింపు ఇచ్చి చైర్మన్, జనరల్ సెక్రెటరీ గా నియమించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధికి విశేష కృషి చేస్తామని ప్రజాసేవ చేస్తూ మానవ దృక్పథంతో, నీతి నిజాయితీతో కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తామని అన్నారు.

# ఎరువుల దుకాణాలలో అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు

**-జిల్లా అధికారి వినోద్ కుమార్**



మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 4:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సాయి మహేశ్వర ఫెర్టిలైజర్ కిషన్ స్పీడ్ ను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు నిలువలు విక్రయ విధానము, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్ లైసెన్సులు, ఇతర రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర ఎంఆర్పికే విక్రయించాలని అధిక ధరలు విక్రయించడం లేదా అక్రమ నిల్వలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన వరి ఏడు సన్న రకాలు సాగును బిపిటి 5204 సాంబ సూరి ఆర్ఎన్ఆర్ 15048 తెలంగాణ సోనా హెచ్ఎంటి సోనా జైశ్రీరామ్ కేఎన్ఎం 1638 డబ్ల్యు జి ఎల్ 44 కేఎన్ఎమ్7715 రైతులతో విస్తృతంగా ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు విత్తనాల విక్రయాలకు సంబంధించిన వివరాలను సీడు ఆన్లైన్ ఓటర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లను ఆదేశించారు. రాబోయే కాలంలో ప్రభావంతో వాతావరణ పరిస్థితులలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు స్థానిక పరిస్థితులకు అనుకూలంగా పంటలను ఎంపిక చేసుకునేలా అవగాహన కల్పించాలని వాతావరణ పరిస్థితులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలు వ్యవసాయ అధికారి రుశేంద్ర బుసేంద్ర మణి వ్యవసాయ శాఖ సిబ్బందితో పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించిన పోర్ట్ పోలియో జడ్జి




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 4



హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో మెడికల్ డిస్పెన్సరీని హైకోర్టు జస్టిస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్టు పోలియో జడ్జి జె.శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. ప్రేమలత మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎస్.సరిత, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎమ్.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్ణాటి కవిత, న్యాయ మూర్తులు వెంకట హైమ పూజిత, కే.సాయిశ్రీ,, బి.రవికుమార్, వి.శివ నాయక్, ఏ.దుర్గ భవాని, డాక్టర్ బి.భవాని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ మురళీధ్కర్, కాటూరి సంజీవరావు,జి మహేష్ సంధ్య, ఉమా, నాగరాజు మల్లెల ఉషారాణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా మెడికల్ మరియు హెల్త్ అధికారి తుక్కారామ్ రాతోడ్ తన సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించారు.

# నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు

## శంకుస్థాపనలు చేయనున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 04 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని చౌదరిగూడ,కాచారం, పాలమాకుల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేయమన్నారు. సందర్భంగా సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పాల్గొననున్న కార్యక్రమాలలో అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సమయపాలన పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల నెరవేరినా వేళ

-లబ్ధిదారుల కండ్లలో ఆనందం నింపిన ఒడితల ప్రణవ్
-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
-డా"మౌటం కుమారస్వామి



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జులై 4 )

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఒడితల ప్రణవ్ బాబు అందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన శ్రీమతి చొప్పరి రాధ బిసాంబయ్య గార్ల నూతన గృహప్రవేశం కార్యక్రమం లో హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమార స్వామి గారు పాల్గొని లబ్ధిదారులను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు శ్రీమతి చొప్పరి రాధ బిసాంబయ్య కాంగ్రెస్ ప్రభుత్వం మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మా ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తపరుస్తూ ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా ఉంటుందని పేదలకు కష్టాల్లో ఉంటే ప్రణవ్ బాబు ముందుంటాడని ఇండ్లు లేని గుడిసెలు లేని నియోజకవర్గం గా హుజురాబాద్ ను తీర్చిదిద్దే ప్రయత్నంలో ముందు ఉంటాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ పరశురాములు వార్డు మెంబర్ గంధసిరి అనిల్ మరియు మాజీ వార్డ్ మెంబర్ వెంగల విజయ్ పాల్గొనడం జరిగింది.

# కబ్జాల కబంధహస్తాల్లో చారిత్రక ఫిరంగి నాలా

-పరిరక్షించకపోతే నీటి వనరులకు ముప్పు
-షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులులి

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 04 తెలంగాణ పత్రిక.






నిజాం కాలంలో నిర్మించిన చారిత్రక ఫిరంగి నాలా (ఫిరంగి కాలువ)ను కబ్జాల నుంచి రక్షించాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం శంషాబాద్ మండలంలోని చౌదర్గూడ, నర్ఖూడ గ్రామాల మీదుగా ప్రవహించే ఫిరంగి నాలాను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకప్పుడు నాలుగు నియోజకవర్గాల్లోని సుమారు 45 గొలుసుకట్టు చెరువులకు సాగు, తాగునీటిని అందించిన ఫిరంగి నాలా, ప్రస్తుతం రియల్ ఎస్టేట్ కబ్జాలు, అక్రమ నిర్మాణాలు, కాలుష్యంతో కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1872లో నిజాం పాలకులు నిర్మించిన ఈ చారిత్రక కాలువ షాబాద్ మండలం చందన్వల్లి నుంచి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వరకు సుమారు 85 కిలోమీటర్ల పొడవునా విస్తరించి, 81 తూములు, కల్వర్టులతో అద్భుతమైన ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలు, ఆదిభట్ల, రావిర్యాల, మంగళ్పల్లి ప్రాంతాల్లో భారీగా అక్రమ లేఅవుట్లు ఏర్పడడంతో 70 అడుగుల వెడల్పు ఉండాల్సిన నాలా కొన్ని చోట్ల 15 నుంచి 18 అడుగులకు కుదించుకుపోయిందని ఆరోపించారు. స్వచ్ఛమైన నీరు ప్రవహించాల్సిన కాలువలో ప్రస్తుతం మురుగునీరు,ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి మురుగు కాలువగా మారిందని తెలిపారు. నాలా పూడికతో నిండిపోవడం, ఆక్రమణలకు గురికావడం వల్ల వర్షాకాలంలో శంషాబాద్, పరిసర లోతట్టు ప్రాంతాలు తరచూ జలమయం అవుతున్నాయని చెప్పారు. 111 జీవో అమల్లో ఉన్న ప్రాంతాల్లోనూ అనుమతుల పేరుతో అక్రమ వెంచర్లు వెలుస్తుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందించాలంటే ఫిరంగి నాలాను తక్షణమే ఆక్రమణల నుంచి విముక్తి చేసి పునరుద్ధరణ చేపట్టాలని బక్కని నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేంజర్ల సురేష్, పులిజాల చంద్రశేఖర్,మద్దెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం వ్యవసాయ సాగుకు అన్ని శాఖలు సమన్వయంతో సన్నద్ధం కావాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జూలై 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, త్రాగునీరు, సాగునీరు, ప్రజారోగ్యం, విద్య, వాతావరణ పరిస్థితులు, ఉద్యానవనం, ఆయిల్ పామ్ విస్తరణ, రైతు రిజిస్ట్రీ, సూక్ష్మ సాగునీరు, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వానాకాలం-2026 వ్యవసాయ సీజన్ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు రిజిస్ట్రీ నమోదు వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్లు, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రుల్లో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో అమలు చేయాలని, ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఫేషియల్ రికగ్నిషన్ విధానం, డిజిటల్ డ్యాష్బోర్డ్ ద్వారా పథకం అమలును సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వానాకాలం వ్యవసాయ సీజన్కు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతులకు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని, రైతు రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో త్రాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను నాణ్యతతో అమలు చేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ విక్టర్, ప్రోహిబిషన్ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ దామోదర్ , వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మోహన్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో చందర్, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లిఖార్జున్ జిల్లా ప్రణాళిక అధికారి రఘునందన్,తదితర అధికారులు పాల్గొన్నారు.

# గట్టుప్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి సిపిఐ(ఎం)

చండూరు తెలంగాణ పత్రిక జులై 4



గట్టుప్పల మండలంలో నూతన భవనం నుండే వైద్య సదుపాయాన్ని ప్రజలకు అందించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం , జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వే నిర్వహించి భవనంలో బెడ్స్ ఏర్పాటు చేయాలి, డాక్టర్లను సిబ్బందిని ఏర్పాటు చేయాలి. ప్రజలకు వస్తున్న సీజనల్ వ్యాధులను నివారించడానికి గ్రామాలలో క్యాంపులు నిర్వహించి వైద్య సదుపాయాన్ని కల్పించాలి. నూతనంగా నిర్మించిన హాస్పిటల్ భవనం కు ప్రహరీ గోడ నిర్మించి మౌలిక వసతులను వెంటనే కల్పించాలి. ఈ భవనం నుండే మండలంలోని ఏడు గ్రామాల ప్రజలకు 24 గంటలు వైద్య సదుపాయం చేయించాలి. ఈ హాస్పిటల్కు అంబులెన్స్ సదుపాయం కూడా ఏర్పాటు చేయాలి. ఈరోజు సిపిఎం పార్టీ గట్టుప్పల బృందం హాస్పిటల్స్ సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ఎండి రబ్బాని, ముసుకు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలని యువతకు పిలుపు

మాడ్గులపల్లి//నల్గొండ//జులై 4:(తెలంగాణ పత్రిక):-




18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు పొందేందుకు అర్హులని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి నల్లగొండ బృంద నాయకులు ఇరిగి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆగ మోత్కూర్ గ్రామంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటు విలువను ప్రతి పౌరుడు గుర్తించాలని, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా తమ బృందంతో కలిసి ఆట, పాట, మాటల ద్వారా కళా ప్రదర్శనలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఇటీవల తెలంగాణలో అమలులోకి వచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం గురించి వివరిస్తూ ఇది బోగస్ ఓట్ల తొలగింపు కోసం చేపట్టిన ప్రక్రియ మాత్రమేనని తెలిపారు. అర్హత కలిగిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని బూత్ లెవల్ అధికారుల బిఎల్ఓ ల సహకారంతో సరైన సమాచారాన్ని ఫారంలో నమోదు చేస్తే సరిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆండెం రేణుక యాదయ్య, బిఎల్ఓ లు యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 4.

కోటగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపీపీఎస్ రాచగల్లి, కోటగల్లి, మీర్జాపూర్ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు.వర్షాకాలం ప్రారంభం కావడంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను, మండలంలోని ఎస్సీ, బీసీ వసతి గృహాలను తనిఖీ చేస్తూ గదులను చుట్టుపక్కల ఉన్న పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వసతిగృవాల ఆవరణలో పరిశుభ్రతను తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవసరమైన చోట్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు.పాఠశాలల్లో



మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు విద్యార్థుల హాజరు పట్టికను పలు రికార్డులను పరిశీలించారు.ఆయన వెంట మండల పరిషత్



అభివృద్ధి అధికారి విష్ణు విద్యా అధికారి శ్రీనివాసరావు స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈలియాజర్ తదితరులు పాల్గొన్నారు.


# పరిచయ వేదికలో మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున గాయత్రి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల పరిచయ సమావేశం ఘనంగా నిర్వహించబడింది ఈసందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిమ్మల సూచించారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీకి మరింత ఆదరణ తీసుకురావాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజలకు చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు, రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను



విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని తిరుపతి సూచించారు ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యా, వైద్యంలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానం





**-రూ. 2.62 కోట్ల విలువైన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..**
**-పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి షాదిముబారక్ కొనసాగింపు..**
**-ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు అడుగులు వేయాలి..**
**-జిల్లాలో సరిపడ యూరియా నిల్వలు..**
**-ప్రభుత్వ వైద్య సేవలను అందరూ వినియోగించుకోవాలి..**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.ఆర్ గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 578 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) లబ్దిదారులకు ?2,62,64,750/- రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేసి అనంతరం పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి చెందిన 101 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులకు ?1,01,36,745 /- రూపాయల విలువ గల చెక్కులను ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుస్థానిక నాయకులతో కలిసి పంపిణి చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రూ.2.62 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్/) చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రాష్ట ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలోని పలువురు అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి భరోసాగా ఎల్ ఓ సీ ద్వారా 348 మందికి 9 కోట్ల 88 లక్షల 38 వేల 750 రూపాయల వరకు లబ్ధిదారులకు అందజేసి వారికి బాసటగా నిలిచామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలు కొనసాగిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలుస్తున్నామని అన్నారు. మహిళల సాధికారతకు ఇవి దోహదపడుతున్నాయని, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు గారు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు వెళ్తున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యే విధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో మరియు వైద్య రంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపులు పొందినట్లు తెలిపారు.వానాకాలం సీజన్ పెట్టుబడి సాయంగా తొలి విడతలో 44.28 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,482.02 కోట్లు జమ చేశామని దశలవారీగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. పంటల మార్పిడి గురించి రైతంగానికి సూచించడమే కాకుండా తానే స్వయంగా ఆయిల్ ఫామ్ తోటలను పెట్టి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో పంటల మార్పిడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న దిగుబడులు అధికంగా వస్తున్నాయని, ఈ సీజన్‌లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే చెల్లింపులు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వలు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించడం జరిగింది. అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు గుర్తించాలని సూచించారు. రైతులు వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగులో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఇంకా అవసరమైతే యూరియాను తెప్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల్లోనే తప్ప చేతల్లో మాత్రం రైతులకు ఎలాంటి ఉపయోగపడటం లేదన్నారు. వడ్లు, మక్కల కొనుగోలులో రాష్ట్రానికి ఎలాంటి చేయూత అందించడం లేదన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనసు పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# గజసింగవరం లో శానిటైజేషన్ కిట్ల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో శనివారం క్రిబ్ కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేశారు. సహకార వారోత్సవాలను పురస్కరించుకొని గంభీరావుపేట సింగిల్ విండో పరిధి గజసింగ వరంలో క్రిబ్ కో ఎరువుల కంపెనీ ప్రతినిధులు కిట్లను అందించారు. స్వచ్ఛత లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సెంటర్, గ్రామ పంచాయతీకు డస్ట్ బీన్ డబ్బాలు, కెమికల్ పాకెట్స్, బ్లీచింగ్, కార్మికులకు హ్యాండ్ గ్లౌజ్ తదితర శనిటైజేషన్ సామాగ్రిని వారు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, తాశీల్దార్ మారుతి రెడ్డి, క్రిబ్కో కరీంనగర్ జిల్లా మేనేజర్ కాశోజు హరీష్, సింగిల్ విండో సీఈఓ రాజిరెడ్డి, ఉప సర్పంచు భాస్కర్, డైరెక్టర్ లు బోయిని నర్సయ్య, చెరుకూరి మురళి, రైతులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# శంకరపట్నం కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

శంకరపట్నం, జూలై 04,తెలంగాణ పత్రిక.



శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం జూలై 6న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల అధికారులు తెలిపారు. ఏడో తరగతిలో 15, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 15 ఖాళీ సీట్లు భర్తీ చేయనున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థినులు జూలై 6 ఉదయం 9 గంటల నుంచి అవసరమైన ధ్రువపత్రాలతో నేరుగా పాఠశాలలో హాజరై ప్రవేశాలు పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ మాధవి సూచించారు.



# విద్యార్థులకు పెన్నులు పంపిణీ

మునగాల - ప్రతినిధి, జూలై 4, తెలంగాణ పత్రిక

విద్యార్థులు చదువులో రాణించాలని బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి చందా సైదాబాబు అన్నారు. శనివారం గణపవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య యాదవ్ కొక్కిరేణి పిఎసిఎస్ చైర్మన్ చందా చంద్రయ్య బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ వార్డు మెంబర్ బిసి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రణబోతు శ్రీనివాసరెడ్డి ఉపేందర్ వెంకట్ రెడ్డి కె.వి సార్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

ఇల్లంతకుంట, జూలై 4 తెలంగాణ పత్రిక :

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 6న బద్దెనపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఇల్లంతకుంట ప్రిన్సిపల్ సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు రెండు జిరాక్స్ కాపీల సెట్లను వెంట తీసుకురావాలని కోరారు.

# పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు విడుదల చేయాలి: టీపీయూఎస్



శంకరపట్నం, జులై 04,తెలంగాణ పత్రిక.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (ప్రాఖూ) డిమాండ్ చేసింది. దశలవారీ ఆందోళనల్లో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించింది. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు, జీవో నెం.25 సవరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కట్కూరి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల కిషన్, కాంప్లెక్స్ బాధ్యులు ముదాం కృష్ణమూర్తి, భూక్యా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

-బిజెపి నాయకుడు పబ్బ శేఖర్



పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 4.

పోతంగల్ మండల కేంద్రంలోని బారడిపోచమ్మ పండుగను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భక్తులు మహిళలందరూ కలిసి బారడి పోచమ్మ తల్లికి ధూప దీప నైవేద్యాన్ని సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు. ప్రతి యేట చేపట్టబోయే కార్యక్రమంలో భాగంగా ఈ పండుగను ఘనంగా గ్రామస్తులందరూ కలిసి నిర్వహించుకోవడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పండగ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. వర్షాలు అధికంగా పడుతూ పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భారడి పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ సమీపంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి దేవాలయ పరిసరాలను శుభ్ర పరచినందుకుగాను గ్రామాలలోని వీధుల గుండా మురికి కాలువల పరిశుభ్రతను రోడ్లను ప్రధాన కూడలి వద్ద ప్రతినిత్యం శుభ్రం చేసుటలో వీరి సేవలను గుర్తించి గ్రామపంచాయతీ పారిశుధ్ధ్య కార్మికులకు బిజెపి యంగ్ డైనమిక్ నాయకుడు పబ్బా శేఖర్ ఆయన సొంత ఖర్చులతో ఆరుగురి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పారిశుధ్ధ్య కార్మికులు పబ్బ శేఖర్ కు కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు పబ్బా శేఖర్ గంధపు పవన్ కేశ వీరేశం మాణికప్ప దేశాయ్ బాబా గంట్ల విట్టల్ సాయ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సారు జర చూడు ! మా బాధ



మునగాల - ప్రతినిధి, జూలై 4, తెలంగాణ పత్రిక

మునగాల మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఇళ్ళ మధ్య నుంచి వ్యవసాయానికి సంబంధించిన తీగలు గతంలో తక్కువ ఎత్తులో వేయడం జరిగింది . ప్రస్తుతం ఇండ్ల మద్యలో ఉండటంతో ఏదైనా ప్రమాదం సంభవించే ఆస్కారం ఉందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అలాగే విద్యుత్ స్తంభం కూడా పక్కకు ఒరిగి కూలే స్థితిలో ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి విద్యుత్ తీగలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్"ఎయిర్‌పోర్టు"లో కీలక అడుగులు..

దశాబ్దాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లావాసులు ఎదురుచూస్తున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఇప్పటికే ప్రతిపాదించిన స్థలాలు సాంకేతిక, ఆర్థిక కారణాలతో అనుకూలం కాదని తేలడంతో, జిల్లా యంత్రాంగం ద్వారా ప్రత్యామ్నాయ స్థలాలపై చేపట్టిన సమగ్ర సాధ్యాసాధ్యాల అధ్యయన నివేదికను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుకు అందజేశారు. ఈ మేరకు జులై 4నమంత్రి తుమ్మల లేఖ రాశారు . గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై గతంలో తాను పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, తాజా పరిణామాలను ఇందులో వివరించారు.

**రెండు పాత ప్రతిపాదనలకు అడ్డంకులు...**

కొత్తగూడెం సమీపంలో గతంలో ప్రతిపాదించిన రెండు స్థలాల్లో ఒకటి సాంకేతికంగా, మరొకటి ఆర్థికంగా(భూసేకరణకు) అనుకూలం కాదని తేలడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సూచన మేరకు జిల్లా యంత్రాంగం స్వతంత్ర సాంకేతిక సంస్థ 'రాజ్ టెక్నాలజీస్'ను రంగంలోకి దించి, సాంకేతికంగా, ఆర్థికంగా అనుకూలమైన కొత్త స్థలాలను గుర్తించే బాధ్యతను అప్పగించింది. ఇటీవల ఢిల్లీలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రిని కలిసినప్పుడు, కొత్త స్థల ప్రతిపాదనపై పది రోజుల్లో ఫీజిబిలిటీ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ మేరకు నిర్దేశిత గడువులోగానే నివేదికను సిద్ధం చేసి కేంద్రానికి పంపడం గమనార్హం. ఆరు ప్రాంతాల పరిశీలన...

**రెండు స్థలాలు ఖరారు**

ఏటీఆర్-72-600 తరహా విమానాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో జిల్లాలోని ఆరు ప్రాంతాల్లో భూమి లభ్యత, భూతల స్వరూపం, రన్‌వే దిశ, ఎత్తు పరిమితి ఉపరితలాలు (అబ్‌స్టకల్ లిమిటేషన్ సర్ఫేసెస్), పర్యావరణ అంశాలు, రవాణా సౌకర్యాలను నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ ప్రాథమిక సాధ్యాసాధ్యాల అధ్యయనంలో సీతంపేట, సుజాతనగర్ ప్రాంతాలు అవసరమైన కీలక సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా, అనుకూలమైన భూతలం, భూవినియోగం, నిర్వహణ పరిస్థితులతో ఉన్నట్లు తేలింది. సుమారు 667 ఎకరాల ప్రతిపాదిత అభివృద్ధి స్థలాన్ని ఎలాంటి ప్రధాన పర్యావరణ, సాంకేతిక అవరోధాలు లేకుండానే సమకూర్చవచ్చని నివేదిక స్పష్టం చేసింది. దీంతో ఏళ్లుగా నానుతున్న స్థల నిర్ధారణ సమస్యకు తెరపడే అవకాశం కనిపిస్తోంది.

**జిల్లా ప్రాధాన్యతను వివరించిన మంత్రి...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యూహాత్మక ప్రాంతంలో ఉండటమే కాక, విశాలమైన గిరిజన, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతంగా విలసిల్లుతోందని మంత్రి తుమ్మల తన లేఖలో పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గనులు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ, బీపీఎల్ వంటి ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు ఈ జిల్లా నిలయంగా ఉందని వివరించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రానికి ఏటా లక్షలాది మంది భక్తులు దేశ, విదేశాల నుంచి తరలివస్తుంటారని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వారి ప్రయాణం మరింత సులభతరమవుతుందని తెలిపారు. అంతేకాక, జిల్లాలోని అటవీ సంపద, ఖనిజ వనరులు, ఎకో టూరిజం అవకాశాలు, ప్రతిపాదిత ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులకు విమానాశ్రయం మరింత బలం చేకూరుస్తుందని, తద్వారా పెట్టుబడులు పెరిగి విద్యా, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.

**సంపూర్ణ సహకారం అందిస్తామన్న మంత్రి...**

ఫీజిబిలిటీ నివేదికను దయచేసి పరిగణనలోకి తీసుకుని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రిని తుమ్మల తన లేఖలో అభ్యర్థించారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని విధాలుగా సంపూర్ణ సహకారం అందిస్తాయని హామీ ఇచ్చారు. ఫీజిబిలిటీ అధ్యయన నివేదిక ప్రతిని కూడా లేఖతో పాటు కేంద్ర మంత్రికి జతచేసినట్లు తెలిపారు.

**త్వరలో వాస్తవరూపం దాల్చనున్న చిరకాల స్వప్నం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లావాసుల దశాబ్దాల కల అయిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, తాజా పరిణామాలతో సాకారానికి మరింత చేరువైందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కేంద్రం నుంచి తుది ఆమోదం లభిస్తే, గిరిజన, పారిశ్రామిక, పుణ్యక్షేత్ర ప్రాధాన్యత కలిగిన ఈ జిల్లాకు గగనతల అనుసంధానం ఏర్పడి, ప్రాంతీయ ఆర్థిక ముఖచిత్రమే మారిపోనుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సర్కారు లక్ష్యం

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి ఆదర్శమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్య, ఉపాధి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదల కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులకు రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లిస్తున్నమని తెలిపారు. యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అసమానతులను దూరం చేయడానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో విషాదం.. ఆరో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

క్యాంపస్ భవనం ఆరో అంతస్తు నుంచి కిందకు దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న విద్యార్థి మృతదేహాన్ని.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఖమ్మంలో ఉంటున్న విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కొడుకు ఉన్నత చదువులు చదువుకుని ప్రయోజకుడవుతాడని ఆశించిన ఆ తల్లిదండ్రులకు ఈ వార్త కోలుకోలేని శోకాన్ని మిగిల్చింది. ఇదిలా ఉంటే.. అభిరూప్ ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఒత్తిడి కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నాడా, లేక కుటుంబంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా, లేక మరేదైనా బలమైన కారణం ఉందా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్ సహాయంతో పోలీసులు అభిరూప్ బస చేసిన హాస్టల్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అక్కడ ఏమైనా సూసైడ్ నోట్ దొరుకుతుందేమోనని వెతుకుతున్నారు. అలాగే అతడి స్నేహితులు, తోటి విద్యార్థులు, లెక్చరర్లను విచారించి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

# అపర్ణ కుటుంబానికి విలేకరుల చేయూత

-దశదినకర్మల కోసం బియ్యం విరాళం

కొత్తగూడెం, జూలై 4 (తెలంగాణ పత్రిక):

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుజాతనగర్‌కు చెందిన యూట్యూబర్ అపర్ణ కుటుంబానికి పలువురు విలేకరులు మానవతా దృక్పథంతో చేయూత అందించారు. ఆదివారం నిర్వహించనున్న అపర్ణ దశదినకర్మల సందర్భంగా అవసరమయ్యే బియ్యాన్ని విరాళంగా అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా అపర్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన విలేకరులు వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి అవసరమైన ప్రతి



సందర్భంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన ప్రజలు కూడా ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆదివారం సుజాతనగర్‌లోని అపర్ణ నివాసంలో నిర్వహించనున్న దశదినకర్మ కార్యక్రమానికి బంధుమిత్రులు, స్నేహితులు, విలేకరుల సోదరులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి సాంబశివరావు, కురిమెళ్ల శంకర్, కత్తి బాలకృష్ణ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పంబాల కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలి

శంకర పట్నం, జులై 04,తెలంగాణ పత్రిక.

పంబాల కులస్తులకు ఎస్సీ గ్రూప్ వన్ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పంబాల కుల ఐక్యవేదిక జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రౌతు అనిల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పంబాల కులస్తులను వర్గీకరణ కింద జీవో సైతం జారీ చేసిందని అసెంబ్లీలో పంబాల కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చిందని ఆయన తెలిపారు. గత సంవత్సరం నుండి కుల ధ్రువీకరణ పత్రాల కొరకు విద్యార్థులు, నిరుద్యోగ యువత కాళ్లకు చెప్పులు అడిగేలా తిరుగుతున్నారని ఆయన అన్నారు. ఇంతకుముందు మాల కులం కింద సర్టిఫికేట్ పంబాల కులస్తులకు ఇచ్చినారని ప్రస్తుతం ఆ సర్టిఫికెట్లను ప్రభుత్వానికి వాపసు చేసినామని అనిల్ వివరించారు. పంబాల ఏసీ కులం సర్టిఫికెట్లు సిద్దిపేట మెదక్ కామారెడ్డి హైదరాబాద్ తదితర జిల్లాల్లో ధ్రువపత్రాలు ఇచ్చినారని ఆయన తెలిపారు. కేవలం



కరీంనగర్ జిల్లాలోనే ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. తాము ఎల్లమ్మ పోచమ్మ పెద్దమ్మ మైసమ్మ తదితర గ్రామదేవతలను పూజిస్తామని ఆయన అన్నారు. శృతి, జెముడికే, పంబజోడు తాళాలు పలక ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో దొబ్బల రాజు, గొట్టె అక్షిత్ కొరిమి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143